తెలంగాణ
TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
సంపుటి : 2 | సంచిక : 264 | ఆదివారం | 16 - 02 - 2025 | పేజీలు : 8 | వెల : 5.00 | www.telanganamuchatlu.in

# కాంగ్రెస్ వైఫల్యాల కారణంగానే నీటి ఎద్దడి



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
తెలంగాణలో ఏడాది పాలనలో కాంగ్రెస్ వైఫల్యంతో నీటి సంక్షోభం దిశగా రాష్ట్రం వెళ్తోందని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. తెలంగాణ వ్యాప్తంగా భూగర్భజలాల గణనీయంగా తగ్గడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోందన్నారు. తెలంగాణను భూగర్భజల సంరక్షణలో ఆదర్శంగా నిలిపిన గత బీఆర్ఎస్ ప్రభుత్వ నీటి ప్రణాళికలు కాంగ్రెస్ పాలనలో పూర్తిగా వైఫల్యానికి గురవుతున్నాయని విమర్శించారు. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో 2014 నుంచి 2023 వరకు భూగర్భజలాలు 56 శాతం పెరిగాయి. మిషన్ కాకతీయ ద్వారా 27,000కు పైగా చెరువులను పునరుద్ధరించాం. దాంతో ఏకంగా 15 లక్షల ఎకరాలకు సాగునీరు అందింది. మరోవైపు 8.93 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం పెరిగింది. రైతులకు ■ మిగతా 7లో..



# బహిరంగ సభకు రాహుల్

- కులగణనపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు..
- రాహుల్ అందుబాటును బట్టి సభల తేదీలను ఖరారు చేస్తాం..
- త్వరలో సూర్యాపేట, గద్వాల్ జిల్లాలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలు
- ఈ సభకు కాంగ్రెస్ సీనియర్ నేత మల్లికార్జున ఖర్గేను ఆహ్వానించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి
- పంచాయతీ ఎన్నికలలో సత్తా చాటాలనే నేపథ్యంలో తమ నిర్ణయం

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి .. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో టెన్ జన్‌పథ్ నివాసంలో సమావేశమయ్యారు. రాహుల్‌తో భేటీ కోసం చాలా రోజులుగా చూస్తున్న రేవంత్ రెడ్డికి.. సమయం కేటాయించడంతో ఢిల్లీ వెళ్లి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కులగణనపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను.. కులగణన ఫలితాలను వివరించినట్లుగా తెలుస్తోంది. అలాగే డెడికేటెడ్ కమిషన్, ఎస్సీ వర్గీకరణ అంశాపైనా వివరించారు. ఈ రెండు అంశాల ఆధారంగా తెలంగాణలో రెండు బహిరంగసభలు ఏర్పాటు చేయాలనుకుంటున్నామని.. వాటికి హాజరు కావాలని రేవంత్ కోరినట్లుగా తెలుస్తోంది. రాహుల్ అందుబాటును బట్టి సభల తేదీలను ఖరారు చేస్తామని తెలిపారు. కులగణన సభను గద్వాలలో.. ఎస్సీ వర్గీకరణ సభకు సూర్యాపేటలో నిర్వహించాలని అనుకుంటున్నారు. ప్రభుత్వం ఏర్పాటు తర్వాత పలు సందర్భాలలో బహిరంగసభలు ఏర్పాటు చేసి.. రాహుల్ లేదా ప్రియాంకలను అహ్వానించాలనుకున్నప్పటికీ సాధ్యం కాలేదు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవానికి సోనియా గాంధీని ఆహ్వానించాలనుకున్నారు. అయితే అనారోగ్య కారణాలతో సోనియా హాజరు కాలేదు. ఇప్పుడు రాహుల్ గాంధీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కులగణను ప్రభుత్వం పూర్తి చేసినందున ఈ సందర్భంగా ఏర్పాటు చేసే సభకు రాహుల్ ఖచ్చితంగా వస్తారని నమ్ముతున్నారు. రాహుల్ కూడా తాను వస్తానని అభయం ఇచ్చినట్లుగా చెబుతున్నారు. మరో వైపు రాహుల్ గాంధీ ఇటీవలి కాలంలో రేవంత్ రెడ్డితో ప్రత్యేకంగా సమావేశం కాలేదు. చాలా సార్లు రేవంత్ రెడ్డి..ఢిల్లీకి వెళ్లినప్పటికీ రాహుల్ గాంధీని కలవలేదు. అదానీతో రేవంత్ రెడ్డి మరీ సన్నిహితంగా ఉంటున్నారన్న కారణంగా రాహుల్ అసంతృప్తికి గురయ్యారన్న ప్రచారం ఏఐసీసీ వర్గాల్లో ఉంది. అయితే రేవంత్ రెడ్డి మాత్రం అలాంటిదేమీ లేదని తానే రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ అడగలేదని చెబుతూ వస్తున్నారు. ఇప్పుడు ఇద్దరి భేటీతో... రెండు మధ్య ఎలాంటి గ్యాప్ లేదని తేలిపోయిందన్న సంకేతాలు రాజకీయ వర్గాలకు పంపినట్లు అవుతుంది. రాహుల్ గాంధీ ఇటీవల వరంగల్ పర్యటనకు రావాలనుకున్నారు. అయితే ఆయన పర్యటన ఎంత వేగంగా ■ మిగతా 7లో..

# రేవంత్ రెడ్డిను చూసి సమాజం తలదించుకుంటోంది



- రాహుల్‌కు పట్టిన గతే రేవంత్‌కు పట్టడం ఖాయం
- బీసీ కులగణన తప్పుల తడకగా మారింది
- మత ప్రాతపదికన రిజర్వేషన్లను బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదు
- కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి

**సిద్దిపేట జిల్లా, తెలంగాణ ముచ్చట్లు :**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కులంపై సీఎం రేవంత్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని బీజేపీ రాజ్యసభ సభ్యులు, పార్లమెంటరీ బోర్డ్ మెంబర్, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా. లక్ష్మణ్ అన్నారు. సిద్దిపేటలో లక్ష్మణ్ పర్యటించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. మోదీ ఒక వర్గానికి, సమాజానికి చెందిన వారు కాదు.. ప్రజలందరి మనిషి. ప్రపంచ ఖ్యాతి కలిగిన వ్యక్తి అని తెలిపారు. మోదీపై గతంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా ఇలాగే అవాకులు, చెవాకులు పేలారని అన్నారు. రాహుల్‌కు పట్టిన గతే రేవంత్‌కు పట్టడం ఖాయమని హెచ్చరించారు. మోదీని విమర్శిస్తే, పేరు వస్తుందని రేవంత్ అనుకుంటున్నారని లక్ష్మణ్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగణన తప్పుల తడకగా మారిందని లక్ష్మణ్ విమర్శించారు. మైనార్టీ బుజ్జగింపు రాజకీయాలకు నిదర్శనమంటే మైనార్టీలతో కూడిన బీసీ కులజాబితా అని చెప్పారు. ముస్లింలను బీసీలో చేర్చి.. ఓట్ల కోసం రేవంత్ పాకులాడుతున్నారని మండిపడ్డారు. మత ప్రాతపదికన రిజర్వేషన్లను బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని చెప్పారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన గ్యారెంటీలకు తూట్లు పొడిచారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ప్రజలు నిరాశతో ఉన్నారని చెప్పారు. మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని లక్ష్మణ్ హెచ్చరించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు సెమీఫైనల్‌గా భావించి రేవంత్ ప్రభుత్వానికి కళ్లెం వేయాలని అన్నారు. మేధావులు ఆలోచన చేసి బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని లక్ష్మణ్ కోరారు. రేవంత్ రెడ్డిను చూసి సమాజం ■ మిగతా 6లో..

# ప్రజాస్వామ్య భారత్‌లో తాము అద్భుతంగా జీవిస్తున్నాము


**న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు :**
భారత్ ప్రజాస్వామ్య దేశమని, ఇక్కడ తాము అద్భుతంగా జీవిస్తున్నామని విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ చెప్పారు. వోటింగ్‌లో పాల్గొని ప్రభుత్వాలను ఎన్నుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో తాను వోటు హక్కు వినియోగించుకున్నానని జైశంకర్ చెబుతూ తన వేలికి ఉన్న సిరా చుక్కను చూపించారు. జర్మనీలోని మ్యూనిచ్ నగరంలో 61వ మ్యూనిచ్ భద్రత మహాసభ జరుగుతోంది. ఆ మహాసభలో పాల్గొన్న జైశంకర్ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజాస్వామ్యం కష్టాల్లో కూరుకుపోయిందా అన్న ప్రశ్నకు సమాధానంగా ఆ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందనే వాదనతో తాను ఏకీభవించనని ఆయన చెప్పారు. భారత ఎన్నికల ప్రక్రియపై తనకు విశ్వాసం ఉందని మంత్రి తెలియజేశారు. భారత్‌లో ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత ఎటువంటి వివాదాలూ ఉండవని జైశంకర్ చెప్పారు. ప్రజాస్వామ్యం మన అవసరాలు తీర్చదని ఒక సెనేటర్ వ్యాఖ్యానించారు. దీనికి జైశంకర్ సమాధానం ఇస్తూ, ప్రజాస్వామ్య భారత్ దాదాను 80 కోట్ల మందికి పోషకాహార సహాయం అందజేస్తోందని వెల్లడించారు. కొన్ని ప్రాంతాల్లో ప్రజాస్వామ్యం సమర్థంగా పని చేస్తుండగా, మరికొన్ని ప్రాంతాల్లో సవాళ్లు ఎదురవుతున్నాయనే విషయాన్ని మాత్రం అంగీకరిస్తున్నానని ఆయన చెప్పారు. అన్ని ప్రాంతాల్లో దీనిని ఒకే విధంగా పరిగణనలోకి తీసుకోరాదని ఆయన అన్నారు. భారత్ బలమైన ప్రజాస్వామ్య దేశం అని మంత్రి స్పష్టం చేశారు. దేశంలో రాజకీయ నిరాశావాదం ప్రబలంగా ఉందన్న వాదనలను జైశంకర్ ఖండించారు.

# మద్యం మత్తులో డ్రైవింగ్..

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
హైదరాబాద్ జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ వద్ద ఓ కారు బీభత్సం సృష్టించింది. ట్రాఫిక్ పోలీస్ బూత్ దిమ్మెల్ని అతివేగంతో ఢీకొట్టింది. దాంతో కారు టైర్, ఆయిల్ ట్యాంకర్ పగిలిపోయింది. మద్యం మత్తులో కారు డ్రైవింగ్ చేసి ఉంటాడనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎయిర్ బెలూన్స్ తెరుచుకోవడంతో డ్రైవర్ కారు దిగి పరారీ అయ్యాడు. వివరాల్లోకి వెళ్తే.. మద్యం మత్తులో యువతీ, యువకులు రెచ్చిపోతున్నారు. తాగి అడ్డగోలుగా రోడ్లపై వాహనాలు నడుపుతూ.. అతివేగం, అజాగ్రత్త, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌తో అమాయకుల ప్రాణాలు తీసుకుంటున్నారు. తాజాగా హైదరాబాద్ చెక్ పోస్ట్ వద్ద ఓ కారు భీభత్సం సృష్టించింది. మద్యం మత్తులో డ్రైవర్ ట్రాఫిక్ పోలీస్ దిమ్మెలను అతివేగంతో ఢీకొట్టాడు. దీంతో కారు టైర్ పగిలిపోవడంతో పాటు ఆయిల్ ట్యాంకర్ నుజ్జునుజ్జు అయింది. ఇక కారు అదుపుతప్పి రోడ్డుపై అతివేగంగా దూసుకువస్తుండడంతో.. ఇది గమనించిన స్థానికులు భయంతో పరుగులు తీశారు. పోలీస్ దిమ్మెల్ని ఢీకొట్టగానే.. కారు డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. మద్యం మత్తులో తూలుతూ అక్కడి నుంచి పారిపోయినట్లు స్థానికులు చెబుతున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు.. సంఘటనా స్థలానికి చేరుకుని కారును స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. ఇదిలా ఉంటే.. శుక్రవారం అర్ధరాత్రి హైదరాబాద్ పాతబస్తీలో కారు భీభత్సం సృష్టించింది. మైనర్లు రాష్ డ్రైవింగ్‌తో రెచ్చిపోయారు. హోండాసిటీ కార్‌తో ఓవర్ స్పీడ్‌తో వచ్చిన ఆ కారు.. దబీర్‌పురా ఫ్లైఓవర్‌ను ఢీ కొట్టింది. దీంతో కారు బోల్తా పడడంతో ఆ మైనర్లకు స్వల్పంగా గాయాలు అయినట్లు తెలుస్తోంది. అయితే కారు.. ■ మిగతా 6లో..

# దేశవ్యాప్త కులగణన జరపాలి..

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
బీసీల పేరుతో రాజకీయాలు చేయొద్దని మోడీ కులం బయటప డాలన్న రాహుల్ గాంధీ కులం బయటపడలన్న దేశవ్యాప్తంగా బిసి కుల గణన చేయాలని అనీ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఎల్బీ నగర్‌లో బొమ్మగోని ధర్మభిక్షం 103వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో మోడీ కులం ఏంటీ రాహుల్ కులం చెప్పండి అంటూ ఆ పార్టీల నాయ కుల మధ్య తీవ్ర స్థాయిలో చర్చ నడుస్తుంది అని వీరి కులాలు తెలియాలి అంటే దేశవ్యాప్త కులగణన చేపడితే తెలుస్తుంది. అన్నారు నిజంగానే బీసీలపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే దేశవ్యాప్త కులగణగా ప్రారంభించాలని డిమాండ్ చేశారు. బీసీ కులాన్ని



అడ్డం పెట్టుకొని రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజసింగ్ బీసీ వాదం కంటే ఎక్కువ హిందు వాదంపైన పని చేస్తాడు. ఆయన బీసీ బిడ్డ అయి నందుకు ఆ పార్టీ ఆయన ను నిర్లక్ష్యం చేస్తుంది అన్నారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఉన్నత పదవులు రాజాసింగ్ లాంటి ఓ బిసి బిడ్డను ఎందుకు ఇవ్వరు అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమాలు జరూపుతూనే అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన మహానీయుడు ధర్మభిక్షం అన్నారు.

# ముగ్గురు దొంగల అరెస్టు..

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
లంగర్ హౌస్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత నెల 15వ తేదీ జరిగిన దొంగతనం కేసును లంగర్ హౌస్ పోలీసులు ఛేదించారు. సుమారు 9:30 తులాల బంగారాన్ని దొంగలించినట్లు ఫిర్యాదు దారుడు లంగర్ హౌస్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అందులో భాగంగా నాలుగు గ్రూపులు వాడిన పోలీసులు విచారణ చేపట్టి సుమారు 100 కెమెరాలను పరిశీలించి ముగ్గురు నిందితులనుఅదుపులోకి తీసుకొని న్యాయనిమితం కోర్టుకు తరలించారు. ఈ ముగ్గురు నేరస్తుల పై పలు పోలీస్ స్టేషన్లలో దొంగతనం కేసులు ఉన్నట్లు పోలీసులు నిర్ధారించారు. వీరి వద్ద నుండి 12 తులాల బంగారంతో పాటు మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకు న్నారు. నిందితులు దొంగలించిన బంగారాన్ని అమ్ముకొని జల్సాలకు అలవాటు పడ్డారని సౌత్ వెస్ట్ జోన్ డిసిపి తెలిపారు.

# సీఎం రేసులో ఉన్నది వీరే..

- కమలం పార్టీ నాయకులు తొందరపాటు పనికి రాదు..!
- అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం వహించారు

**న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు :**
దేశ రాజధాని ఢిల్లీలో 27 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ తరువాత భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అధికారాన్ని కైవసం చేసుకుంది. అయితే అసెంబ్లీ ఎన్నికల తరువాత ముఖ్యమంత్రి ఎంపిక విషయంలో కమలం పార్టీ నాయకులు తొందరపాటు పనికి రాదని భావిస్తున్నారు. ఇందుకు గత అనుభవాలతో పాటు ప్రస్తుత సామాజిక పరిస్థితులు కారణాలను వారు పరిగణిస్తున్నారు. ఈ క్రమంలో బీజేపీ కొన్ని సర్‌ప్రైజ్‌లను ప్రకటించనున్నట్లు సంకేతాలు వస్తున్నాయి. ఢిల్లీకి 1991లో పాక్షిక రాష్ట్ర హోదా లభించింది. 1993 సంవత్సరంలో ఢిల్లీలో తొలిసారి పూర్తి స్థాయి ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించింది. అయితే.. ఆ అయిదేళ్ల కాలంలో రాజకీయ ఒత్తిళ్లు, పరిస్థితులు, ప్రజల అసంతృప్తి కారణంగా ముగ్గురు ముఖ్యమంత్రులు.. మదన్ లాల్ ఖురానా, షాహిబ్ సింగ్ వర్మ, సుష్మా స్వరాజ్‌లను మార్చాల్సి వచ్చింది. ఆ తర్వాత బీజేపీ అధికారం కోల్పోయి.. మళ్లీ ఇన్నేళ్లు ఎన్నికల్లో విజయం కోసం ఎదురు చూడాల్సి వచ్చింది. ఇప్పుడు, సుదీర్ఘ కాలం తర్వాత దక్కిన అధికారాన్ని ఎలాగైనా నిలబెట్టుకోవడమే లక్ష్యంగా బీజేపీ పెట్టుకుంది.

**సిఎం ఎంపిక విషయంలో బిజేపీ అధిష్ఠానం అనూహ్య నిర్ణయాలు**

ఇటీవల గెలిచిన రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి అభ్యర్థుల ఎంపిక విషయంలో బీజేపీ తీసుకున్న నిర్ణయాలు రాజకీయ వర్గాల అంచనాలను కూడా మించిపోయాయి. మధ్యప్రదేశ్‌కు మోహన్ యాదవ్, రాజస్థాన్‌కు భజన్ లాల్ శర్మ, ఛత్తీస్‌గఢ్‌కు విష్ణుదేవ్ సాయ్‌లను ఎంపిక చేయడం ఇందుకు నిదర్శనం. ఇందులో, రాజస్థాన్



విషయంలో తొలిసారిగా ఎమ్మెల్యేగా నెగ్గిన భజన్ లాల్‌కు ముఖ్యమంత్రి పదవిని ఇవ్వడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ విషయంలో కూడా ఇలాంటి సర్‌ప్రైజ్ నిర్ణయం వెలువడే అవకాశం ఉంది. ఢిల్లీ కోసం ఇద్దరు డిప్యూటీ ముఖ్యమంత్రుల ఫార్ములాను బీజేపీ అనుసరిస్తోంది. బీజేపీ పాలిత రాష్ట్రాలైన ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో ఇదే పద్ధతిని అవలంభిస్తోంది. అలాగే, ఢిల్లీని బీజేపీ మినీ ఇండియాగా భావిస్తోంది. బీజేపీ విజయంలో సిక్కులు, పూర్వాంచలీ, పంజాబీలు, ఉత్తరాఖండీ, వైశ్యాస్, జాట్ వంటి అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం వహించారని పార్టీ నాయకులు భావిస్తున్నారు. కాబట్టి, డిప్యూటీ ముఖ్యమంత్రుల ఎంపికలో కూడా సామాజిక సమీకరణను ప్రధానంగా.. ■ మిగతా 6లో..

# 96 42 లక్షల మంది విద్యార్థులకు బోర్డు పరీక్షలు షురూ..

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ దేశవ్యాప్తంగా 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి, 12వ తరగతి పరీక్షలు ఫిబ్రవరి 15న నుంచి ప్రారంభమయ్యాయి. మొత్తం 42 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాస్తున్నారు. భారత్ సహా 27 దేశాల్లో ఈ పరీక్షలు జరుగుతున్నాయి. పదో తరగతి పరీక్షలు మార్చి 18వ తేదీ వరకు, 12వ తరగతి పరీక్షలు ఏప్రిల్ 4 వరకు జరగనున్నాయి. తొలిరోజు పదో తరగతి ఇంగ్లీష్ సబ్జెక్టు, 12వ తరగతికి ఆంత్రప్రెన్యూర్‌షిప్ సబ్జెక్టుల పరీక్షలు జరిగాయి. నేటి నుంచి ఆయా తేదీల్లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. ఇక తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారు. తెలంగాణ నుంచి పదో తరగతి విద్యార్థులు ■ మిగతా 6లో..

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

# మానవ జన్మ ఉత్తమమైనది

▶▶ ఐటీడీఏ పిఓ బి రాహుల్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :**


ప్రపంచంలో అన్ని జీవరాశుల కంటే ఉత్తమమైనది మానవ జన్మని, అందులో ముఖ్యమైనది సర్వేంద్రియానం నయనం ప్రధాన మైనవని, ప్రపంచాన్ని చూసేది అంచనా వేసేది కళ్ళతోనే కాబట్టి నిరుపేదలైన గిరిజనులకు ప్రపంచాన్ని చూసేటట్లు సేవలందిస్తున్న లైన్స్ క్లబ్, రెడ్ క్రాస్, మారుతి నర్సింగ్ కళాశాల సభ్యులకు ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం నాడు భద్రాచలంలోని మారుతి నర్సింగ్ కళాశాల ఆవరణలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, పుష్పగిరి కంటి ఆసుపత్రి సికింద్రాబాద్ వారి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర చికిత్స శిబిరం ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో నిరుపేదలైన గిరిజనులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు చేయించి దానికి తగ్గట్లు సౌకర్యాలు కల్పించడం చాలా సంతోషకరమని, మానవసేవే మాధవసేవ అన్న సూక్తిని మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు మరియు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు వారికి లైన్స్ క్లబ్ సభ్యులు సహకారం అందించడంతో మారుమూల ప్రాంత 150 గిరిజన గ్రామాలలో తిరిగి కంటి సమస్యతో బాధ పడుతున్న వారిని గుర్తించి వారికి కంటి పరీక్షలు చేసి చూపు తెప్పించి ప్రపంచాన్ని చూసే విధంగ కృషి చేస్తున్న సభ్యులను గిరిజనులు జీవితాంతం తలుచుకుంటారని అన్నారు. మారుతి నర్సింగ్ కాలేజీలో చదువుతున్న విద్యార్థినిలు చదువుతోపాటు ఇటువంటి సేవా కార్యక్రమాలలో పాల్గొని గిరిజనులకు సేవలందించాలని అన్నారు.



అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకవర్గం సభ్యుడు ఇవి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత సంవత్సరం నవంబర్ ఆరో తారీకు నుండి ఫిబ్రవరి 15వ తారీకు వరకు అనగా 102 రోజులలో 26 క్యాంపులు ఏర్పాటు చేసి 1075 మంది నిరుపేద గిరిజనులకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి రెడ్ క్రాస్ సొసైటీ వారి సొంత ఖర్చులతో హైదరాబాద్ కంటి ఆపరేషన్లు చేయించి తిరిగి వారి గమ్యస్థానాలకు జరిగిందని అన్నారు. అనంతరం డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు మాట్లాడుతూ కార్యక్రమానికి ఉచిత కంటి వైద్య శిబిరం కార్యక్రమం విజయవంతం అవ్వడానికి అహర్నిశలు సేవలందించిన లైన్స్ క్లబ్, రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కళాశాల ఫ్యాకల్టీలు, విద్యార్థినిలకు మరియు వాలంటీర్లకు అభినందిస్తూ ఎటువంటి సేవా కార్యక్రమాలలో పాల్గొని



గిరిజనులకు మరిన్ని సేవలు అందించాలని అన్నారు. అనంతరం ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం అవ్వడానికి కృషి చేసిన డైరెక్టర్లకు, మారుతి నర్సింగ్ కళాశాల ఫ్యాకల్టీలకు, ఇబ్బందికి, విద్యార్థినిలకు ప్రోత్సాహకాలు అందించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏడిఎంహెచ్ఓ చైతన్య, రెడ్ క్రాస్ మరియు లైన్స్ క్లబ్ సభ్యులు సూర్యనారాయణ, సిద్ధులు, సంజీవరావు, శ్రీనివాసరెడ్డి, కామేశ్వరరావు, వెంకట పుల్లయ్య, స్వామి పాల్గొన్నారు.



## రేషన్ కార్డుల సేవలు నిరంతర ప్రక్రియ, ప్రజలు సహకరించాలి

▶▶ ఈడీఎం సైదేశ్వర రావు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

కొత్త రేషన్ కార్డుల సేవలు నిరంతర ప్రక్రియ అని ప్రజలు సహకరించాలని ఈడీఎం సైదేశ్వర రావు అన్నారు. ఈఎస్డి కమిషనర్ మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు కొత్తగా ప్రవేశపెట్టిన రేషన్ కార్డ్ సేవ మరియు మీ సేవ కేంద్రాల పనితీరును పరిశీలించడానికి శనివారం ఈ డిస్టిక్ మేనేజర్ సైదేశ్వరరావు, టీజీటీఎస్ డి ఎం రఘు పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని మీసేవ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మీసేవ ఆపరేటర్లందరూ వివిధ అవసరాల కోసం మీసేవ కేంద్రాలకు వచ్చే ప్రజల వద్ద నుండి అదనపు రుసుములు వసూలు చేయకూడదని, మీసేవ కేంద్రానికి వచ్చే ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా ఉండాలని సూచించారు. ఎవరైనా నిర్ణీత రుసుము కంటే అధికంగా వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు మీసేవ కేంద్రాలలో ఏదైనా సమస్యలు ఎదుర్కొన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1100కి ఫోన్ చేయడం ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా వారు మీ సేవ కేంద్రాల్లో ప్రజలతో కొత్త రేషన్ కార్డులు, రేషన్ కార్డుల్లో సవరణలు నిరంతర ప్రక్రియ అని అందరూ సహకరించాలని కోరారు.

## మారుమూల గిరిజన ప్రాంతాలకు నిధులు కేటాయించాలి



▶▶ ఐటిడిఏ పిఓ బి రాహుల్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

మారుమూల ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసి గిరిజన గ్రామాలలోని గిరిజనులకు అనేక అభివృద్ధి పనులు చేయడానికి నిధులు మంజూరు చేయాలని భారత్ ఎలక్ట్రానిక్ లిమిటెడ్ బృందం సభ్యులకు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మారుమూల గిరిజన ప్రాంతాలలోని గిరిజన గ్రామాలలో గిరిజన కుటుంబాలకు మౌలిక వసతులు కల్పన కొరకు అధ్యయనం చేయడానికి వచ్చిన భారత్ ఎలక్ట్రానిక్ లిమిటెడ్ బృందం సభ్యులు తన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనుల కుటుంబాలు మరియు గిరిజన పిల్లల కొరకు విద్యా వైద్యం గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు సిఎస్సార్ ద్వారా నిధులు మంజూరు చేయాలని అన్నారు. గిరిజన గ్రామాలలోని గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, భద్రాచలం పట్టణంలోని ఏరియా ఆసుపత్రి, ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను సందర్శించడం జరిగిందని బృందం సభ్యులు పిఓ కి తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, భారత్ ఎలక్ట్రానిక్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంతు సేవ లాల్ జయంతి వేడుకలు

**వనపర్తి,తెలంగాణ ముచ్చట్లు :**



వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం చికర్ చెట్టు గ్రామంలో ఘనంగా బంజారా నాయకులు కిషన్ నాయక్ ఆధ్వర్యంలో సంతు సేవాలాల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బంజారా నాయకులను ప్రత్యేక హోదా కింద గుర్తించి బంజారాలను ఆదుకోవాలని వారు తెలిపారు. బంజారాలకు (లంబాడీలకు) రిజర్వేషన్లతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ప్రతి గ్రామంలోని బంజారా నాయకులు (ప్రజలు) ఫిబ్రవరి 15వ తేదీన ఘనంగా వేడుకలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. పెద్దమందడి మండల పరిధిలోని చీకర్ చెట్టు తండా గ్రామంలో శనివారం రోజు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగిందని బంజారా నాయకుడు కిషన్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కిషన్ నాయక్, గోవింద్ నాయక్, రాధాకృష్ణ, హనుమంతు, బద్రు నాయక్, రెడ్యా నాయక్, తావు నాయక్, సేవ్య నాయక్, ఖందర్ నాయక్, శీను నాయక్, ఎం గణేష్, సురేష్ నాయక్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చు

▶▶ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలు అరికట్టే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు.జిల్లా పరిధిలోని పరిశ్రమలు,వ్యాపార సముదాయాలు,కాలనీలు మరియు ఇండ్ల పరిసరాలలో సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పించాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ శనివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని,సీసీ కెమెరాల వల్ల భద్రతా ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు.దొంగతనాల నివారణకు,రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.జిల్లాలోని ప్రధాన రహదారులు,ముఖ్యమైన ప్రదేశాలలో కెమెరాలను ఏర్పాటు చేస్తే నేరాలను అరికట్టవచ్చని తెలిపారు.సీసీ కెమెరాల ఏర్పాటుకు పరిశ్రమల యాజమాన్యాలు,వ్యాపారస్తులు మరియు అన్ని వర్గాల ప్రజలు పోలీసు వారికి సహకరించాలని కోరారు.ఇప్పటికే జిల్లాలో నమోదైన చాలా కేసులలో సీసీ కెమెరాల ద్వారా నిందితులను పట్టుకోవడం జరిగిందని అన్నారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలు మరియు కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.నేరాలను ఛేదించడంతోపాటు నియంత్రించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకంగా మారిందని అన్నారు.కావున జిల్లా ప్రజలందరూ పోలీస్ యంత్రాంగానికి సహకరిస్తూ తాము నివసించే ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## నేడు.. జిల్లాలో ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పర్యటన

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి జిల్లాలో ఆదివారం పర్యటించనున్నారు. ఉదయం 9 గంటలకు ఖమ్మం చేరుకుంటారు. మధిర, ఖమ్మం నియోజకవర్గాల్లో పలు ప్రైవేట్ కార్యక్రమాలకు, శుభకార్యాలకు హాజరవుతారు. ఈ మేరకు నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయం నుంచి శనివారం ఓ ప్రకటన విడుదలైంది.

## బంజారాల కారణజన్ముడు ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్





▶▶ భద్రాచలంలో శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు

▶▶ ఆయన ఆశ సాధన కోసం గిరి బిడ్డలు కృషి చేయాలి

▶▶ ఆర్డీవో దామోదర రావు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :**

ఎందరో మహనీయులు పుట్టిన గడ్డ మన భారతదేశం అని దాంట్లో కారణ జనుముడు, బంజారా జాతి ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జాతిని ఒకే తాటిపై నడిపించిన మహనీయుడు సేవలాల్ మహారాజ్ అడుగుజాడలో నడిచి ఆయన ఆశయ సాధనం కోసం ప్రతి గిరిజన బిడ్డ కృషి చేయాలని, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు అన్నారు.శనివారం నాడు భద్రాచలం పట్టణంలోని గిరిజన భవనంలో ఏర్పాటుచేసిన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి సందర్భంగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం భద్రాచలం ఆధ్వర్యంలో భోగ బండారో కార్యక్రమం నిర్వహించిన కార్యక్రమానికి బంజారా కమిటీ సభ్యులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ కార్యక్రమానికి వచ్చిన ఆర్డీవో మరియు ముఖ్య అతిథులకు కమిటీ సభ్యులు బంజారా సాంప్రదాయపరకారం ఘనంగా స్వాగతం పలికారు. సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి, భోగ్ బండారో, వింతీ కార్యక్రమం బంజారా సోదరుల సమక్షంలో ప్రతిజ్ఞ చేసిన అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ జాతీ ఐక్యత కోసం అందరం పాటుపడాలని, పిలుపునిచ్చారు. లంబాడీలు దేవుడిగా భావించి సంతసేవాలాలును కొలుస్తారని, సేవాలాల్ జంతుబలికి తీవ్ర వ్యతిరేకి అని,తల్లిదండ్రులను మహిళలను గౌరవించాలని ప్రజలకు ఆయన బోధించారు. ప్రకృతిని వన్యప్రాణులను పరిరక్షించడం ద్వారా మానవజన్మ సార్థకత చేకూర్చుకోవాలని సూచించేవారని,ఒక సంఘసంస్కర్త, ప్రకృతి ప్రేమికుడు ఆధ్యాత్మిక గురువు, బంజారాల సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షకుడు, జాతి ఉద్ధారకుడు, భారతదేశంలో 10 కోట్ల కు పైచిలుకు జనాభా కలిగిన బంజారాలు ప్రతి సంవత్సరం సేవాలాల్ జయంతిని జరుపుకుంటున్నారని అన్నారు.చత్రపతి శివాజీ, గురునానక్ ,గౌతమ బుద్ధుడి లాంటి మహనీయులు ప్రజల జీవన విధానం కొరకు ఏ విధంగా పాటుపడ్డారో, లంబాడి బంజారా తెగల జీవన విధానం బాగుపడటానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని, అటువంటి మహనీయుల కోవకు చెందిన వాడే సంత్ సేవలల్ మహా రాజ్ అని, మన భారత దేశంలోనే కాక కర్ణాటక నుండి ఉత్తరప్రదేశ్ వరకు రాజస్థాన్ నుండి తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో ఉన్న బంజారా జాతి జీవన విధానం కొరకు ఆయన పాటుపడ్డారని, దేశంలోని గోరు బంజారాలకు స్ఫూర్తిని నింపిన మహానుభావుడు అని,

సంచార జీవితం నుండి ప్రతి బంజారా తెగలను తండ జీవితం వైపు మళ్ళించారని, మద్యం మాంసాలను మాన్పించే ప్రయత్నం చేశాడని, బంజారా తెగల అభివృద్ధికి దేశమంతటా సంచారం చేసి హితబోధ చేశాడని ఆయన అన్నారు. అనంతరం గిరిజన సాంప్రదాయ నృత్యమైన బంజారా డాన్సను, పాఠశాల విద్యార్థినిలు ప్రదర్శించిన నృత్యాలను వారు తిలకించి ఆనందించారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఏవో గనియ, దుమ్ముగూడెం తాసిల్దార్ అశోక్ కుమార్, ఏటీడీవో అశోక్, బంజారా సంఘం నాయకులు జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ ఎల్ వెంకటేశ్వర్లు బన్సీలాల్, కృష్ణ, గోవింద్, రంగ, బాలియా, హరిచంద్ర నాయక్, రాముడు, వీరన్న, శ్వేత, రంజిత్, బి వెంకటేశ్వర్లు, మాలోత్ కీమా, భూక్య సాయి కౌశిక్, దేవా, రవి, మోహన్లాల్, తార చంద్, నాగులు,బి వీరన్న, బిక్ష, బాలు, సరియా, వీరు నాయక్, మదర్, రాంబాబు, చిన్న అర్జీ, సింధు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బంజారా సోదరులు, సోదరీమణులు, విద్యార్థులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

**తెలంగాణ ముచ్చట్లు (నూగూరు) వెంకటాపురం ములుగు జిల్లా**



మండలంలోని అనుమతులు లేకుండా అక్రమంగా గోదావరి వాగులు, వంకలనుండి ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి,ఇసుక తోలకాలు జరిపితే, ట్రాక్టర్ సీజ్ చేసి, యజమానులకుకఠిన చర్యలు తప్పవని తాసిల్దార్ హెచ్చరిక చేశారు. మండలంలోని ఇసుక ర్యాంపులలో రెవిన్యూ, పోలీస్ , టిఎస్ ఎండిసి, సిబ్బంది నిత్యం తనిఖీలు జరుగుతాయని పత్రికా ముఖంగా తెలియజేశారు.

# కాంగ్రెస్ అవినీతి ఆరోపణల్లో వాస్తవం లేదు

- నేను పార్టీ మారనందుకే నాపై అవినీతి ఆరోపణలు.
- అధికారులపై రాజకీయ ఒత్తిడి
- దీంతో పొంతన లేని విధంగా రికవరీ ఉత్తర్వులు.





**మెదక్ బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :**
టేక్మాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపిస్తున్నట్లుగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఎలాంటి అవినీతి జరగలేదని, తనపై చేస్తున్న ఆరోపణలు కేవలం రాజకీయ దురుద్దేశ్యంతో చేస్తున్నవేనని టేక్మాల్ పీఏసీఎస్ ఛైర్మన్ యశ్వంత్ రెడ్డి పేర్కొన్నారు. సొసైటీలో రూ.23,34,933 అవినీతి జరిగిందని, అట్టి డబ్బును రికవరీ చేయాలని అధికారులు ఆదేశించారని, అవినీతికి పాల్పడిన ఛైర్మన్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఛైర్మన్ యశ్వంత్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వీరప్ప, పార్టీ నాయకులు శనివారం ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ యశ్వంత్ రెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నట్లు సొసైటీలో ఎలాంటి అవినీతి జరగలేదన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రూ.11,46,325 అవినీతి జరిగినట్లుగా చెప్పిందంట్లో ఏ మాత్రం నిజం లేదన్నారు. సొసైటీకి సంబంధించిన పాత గోదాం రిపేరు, ప్రహారిగోడ నిర్మాణం, సీసీ, నీటి సౌకర్యం కోసం వేసిన బోరు ఖర్చులను కొత్తగా నిర్మించిన భవనానికి సంబంధించిన బిల్లులో విచారణ అధికారులు చూపడం వల్లనే ఈ తేడా ఉందన్నారు. 2019లో పెట్రోల్ బంకు ఏర్పాటు కోసం తీర్మానం చేయడం జరిగిందని, 2020లో బంకు ప్రారంభించినట్లు చెప్పారు. పెట్రోల్ బంకు నిర్మాణం కోసం అయిన ఖర్చును ఎంబి ప్రకారమే బిల్లులు తీసుకోవడం జరిగిందన్నారు. అయితే బంకు నిర్మాణం పూర్తి చేసి, పెట్రోల్ తెచ్చినప్పటికి అమ్మకానికి అనుమతికి 18నెలలు ఆలస్యం కావడం, అదే సమయంలో పెట్రోల్ ధర తగ్గడం వల్ల వ్యత్యాసం వచ్చిందన్నారు. పెట్రోల్ బంకు నిర్వహణ అధికారులకు సంబంధించినది. పెట్రోలు ఎంత కొనుగోలు చేశారు, ఎంత అమ్మకం జరిగింది, మిగులు ఉన్న పెట్రోల్ ఎంతా అనేది పూర్తిగా లెక్కలు చూడకుండానే రూ.5,14,167 అక్రమాలు జరిగాయని చెప్పడం సరికాదన్నారు. రుణాలు ఇచ్చినప్పుడు రైతుల నుంచి షేర్ అమౌంట్ తీసుకునేది బ్యాంకు. దీనికి ఛైర్మన్ కు ఏమీ సంబంధం లేదు. రైతుల నుంచి 10శాతం కంటే ఎక్కువగా షేర్ అమౌంట్ తీసుకుంటున్న విషయం నాకు తెలియదన్నారు. కేవలం రాజకీయ దురుద్వే శ్యంతో చేస్తున్న ఆరోపణలు తప్ప ఇందులో ఏమాత్రం నిజం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరితే అవినీతి విచారణ ఉండదని, పార్టీలో చేరాలని తనపై ఎంతటి ఒత్తిడి చేసిన తాను పార్టీ మారే ప్రసక్తే లేదన్నారు. తాను కాంగ్రెస్ ఉన్న సమయంలో కనిపించని అవినీతి, బిఆర్ఎస్ పార్టీలో చేరాక, అది కూడ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తెలిసిందా అన్నారు. రైతుల సమక్షంలో బహిరంగ సమావేశం నిర్వహించి అవినీతిపై చర్చిద్దామన్నారు. విచారణ పూర్తి స్థాయిలో జరగలేదని, అసంపూర్తిగా ఉందన్నారు. లేనిపోని ఆరోపణలు చేస్తూ అభివృద్ధి పథంలో ఉన్న సొసైటీలో విచారణ పేరిట రైతులకు బ్యాంకు నుంచి లోన్లు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ ఆగం చేసిందన్నారు. జిల్లాలోని సొసైటీలన్ని రూ.5లక్షల వ్యవయంతో భవనం కడితే గతంలో ఉన్న సొసైటీ ఛైర్మన్, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రూ.6.32లక్షల వ్యయంతో భవనం కట్టారని చెప్పారు. జిల్లాలో అంతట రూ.5లక్షలు ఐతే టేక్మాల్ లో మాత్రం రూ.6.32లక్షలు తీసుకున్నవాళ్లు అవినీతి గురించి మాట్లాడటమా..? అని సొసైటీ ఛైర్మన్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిక అధికారులపై ఒత్తిడి తెచ్చి చేయించనట్లుగా విచారణ ఉందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భక్తుల వీరప్ప అన్నారు. పొంతన లేదని విధంగా ఉన్న రికవరీ ఉత్తర్వులే ఇందుకు నిదర్శనమన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక ఇలాంటి అవినీతి ఆరోపణలు చేయడం శోచనీయమన్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ సాదు కిషన్, మాజీ సర్పంచ్ లు, సాయిలు, శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మోహన్ నాయక్ మండల బీఆర్ ఎస్ పార్టీ నాయకులు యంఎ సలీం, నాయికోటీ భాస్కర్, కమ్మరి సిద్దయ్య, చింతా రవి, గోవింద చారి, సాయి బాబా, దుర్గయ్య, మల్లేశం, సుధాకర్, ఈశ్వరప్ప, సాయిబాబా,యాదయ్య, మాణిక్యం, రమేష్, యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.



## రాజీనామా చేసి మళ్లీ గెలవండి
# కేటీఆర్‌కు బహిరంగ సవాల్

- అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు
- వనపర్తి ఎమ్మెల్యే మేఘ రెడ్డి

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతుందని, ఇల్లు నిర్మించుకుంటామనే భరోసా ఉన్న వారంతా ఇళ్ల నిర్మాణం చేపట్టుకోవచ్చుననీ..సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా అందుతుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.శనివారం వనపర్తి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా ప్రతి ఒక్కరికి అందుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని రాజీనామా చేయాలంటూ ఇటీవల కేటీఆర్ మాట్లాడిన మాటలకు ఎమ్మెల్యే తీవ్రంగా స్పందించారు.దమ్ముంటే తండ్రి, కొడుకు, బావ ముగ్గురు రాజీనామాలు చేసి మళ్లీ గెలవాలని మీకు డిపాజిట్లు కూడా గల్లంతవ్వడం ఖాయమని ఖాయమని ఆయన సవాల్ విసిరారు.పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని పూర్తిగా దివాలా తీయించిన మీరు నేడు గ్రామ గ్రామాన హరికథలు చెప్తే నమ్మేవారు ఎవరూ లేరని ఎమ్మెల్యే అన్నారు.అధికారం కోల్పోయిన నాయకులు గ్రామాల మీద పడి అబద్ధాలు ప్రచారం చేస్తూ తిరుగుతున్నారని అటువంటి వారిని ఎవరు నమ్మరాదని ఎమ్మెల్యే సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్ నుంచి జెడ్పిటిసి వరకు ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ సూచించిన అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన వనపర్తి మండలం, వనపర్తి పట్టణానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, వనపర్తి మార్కెట్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, వనపర్తి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు ఆయా గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన పోలీస్ కుటుంబానికి భద్రత చెక్కు అందజేసిన సిపి



**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు :**
హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు:ఆకస్మికంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి పోలీస్ భద్రత నుండి మంజూరైన చెక్కును వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్ శనివారం అందజేసారు. వివరాల్లోకి వెళితే నర్సంపేట పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న జనార్ధన్ గత సంవత్సరం సెప్టెంబర్ 7 వ తేదిన అనారోగ్యం తో మరణించాడు. దీనితో తెలంగాణ పోలీస్ భద్రత పథకం ద్వారా మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి మంజూరు చేసిన 7 లక్షల 89 వేల రూపాయల చెక్కులను పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు అందజేసారు. ఈ సందర్భంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబ స్థితిగతులపై ఆరా తీయడంతో పాటు, శాఖపరంగా రావల్సిన బెనిఫిట్లను అందజేసేందుకు తక్షణ చర్యలు గైకొనాల్సిందిగా పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమములో అదనపు డీసీపీ రవి, పరిపాలన విభాగం ఏవో రామకృష్ణ స్వామి, సెక్షన్ సూపరింటెండెంట్ రమా దేవి, సహాయ సిబ్బంది శ్రవణ్ పాల్గోన్నారు.

## అంగన్వాడి సెంటర్లో ఘనంగా అన్న ప్రసన్న వేడుక

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :**



ఖమ్మం జిల్లా అర్బన్ ప్రాజెక్టులో ముస్తఫా నగర్ సెక్టరలో ముస్తఫా నగర్ 1 సెంటర్ లో శ్రీమంతాల కార్యక్రమం మరియు ముస్తఫా నగర్ 2 కొత్తూరు 2 సెంటర్లలో అన్న ప్రసన్న వేడుక జరిగింది. దీనిలో భాగంగా ముస్తఫా నగర్ సెక్టార్ సూపర్వైజర్ విజయలక్ష్మి , అంగన్వాడి టీచర్ ధనలక్ష్మి, కృష్ణవేణి జి, సిహెచ్ పద్మ, మరియు ఆయాలు ఆశా వర్కర్లు గర్భిణీలు బాలింతత తల్లులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థను పటిష్టం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



- 200 కోట్ల రూపాయలతో శ్రీనివాసపురంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ ఏర్పాటుకు శ్రీకారం
- విద్యార్థులకు దుస్తులు,విద్యా ఉపకారణాల పంపిణీ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘ రెడ్డి

**వనపర్తి,తెలంగాణ ముచ్చట్లు :**
తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ప్రత్యేక దృష్టి సారించిందని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు సైతం ఉన్నత విద్యను అందించాలన్న ఉద్దేశంతో ముందుకెళ్తోందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాసపురం పాఠశాలలో శనివారం విద్యార్థులకు, ఏకరూప దుస్తులు, విద్యాభ్యాస ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామాలలోని పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు.గ్రామస్తుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మాల రాములు వితరణ చేసిన విద్యాభ్యాసన ఉపకరణాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని ఈ విధంగా దాతలు ముందుకు వచ్చి పాఠశాల బలోపేతం కోసం పాటుపడాలని ఎమ్మెల్యే సూచిం చారు.రానున్న కాలంలో వనపర్తి జిల్లాలో శ్రీనివాసపురానికి ప్రత్యేక గుర్తింపు వస్తుందని జిల్లా మహిళా సమైక్య భవనం సైతం శ్రీనివాసపురం లోనే నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.శ్రీనివాసపురం పాఠశాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు తాను ఎల్లవేళలా సహకరిస్తానని ఎమ్మెల్యే తెలిపారు.అనంతరం విద్యార్థులకు ఏకరూప దుస్తులను విద్యాభ్యాసన ఉపకరణాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య, న్యాయవాది తిరుపతయ్య, స్థానిక మాజీ కౌన్సిలర్ విభూది నారాయణ విద్యాధికారులు,పాఠశాల ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి



**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. శనివారం బంజారా వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఇల్లందు క్రాస్ రోడ్ లో గల కార్తీక వనంలో ఏర్పాటు చేసిన సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా కలెక్టర్ ను బంజారా సాంప్రదాయం ప్రకారం బంజారా ఉద్యోగులు సంప్రదాయం పద్ధతిలో తలపాగా చుట్టి ఎద్దుల బండి పై వేదిక వద్దకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ సంపత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జ్యోతి ప్రజ్వలన చేసి, భోగ్ బండారో , వింతి కార్యక్రమాలను నిర్వహించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .. సంత్ సేవాలాల్ తన బోధనల ద్వారా బంజారా జాతి అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. తండాల నిర్మాణానికి తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. హింస, మత్తు, ధూమపానాలకు దూరంగా ఉండాలని హితువు పలికి యావత్ ప్రజానీకానికి ఆదర్శంగా నిలిచారని, బంజారా జాతిని చీకటి నుంచి వెలుగులోకి తీసుకొచ్చిన ఒక విప్లవ చైతన్య మూర్తి అని, దేశం గర్వించదగ్గ గొప్ప ఆధ్యాత్మికవేత్త, సమాజ శ్రేయస్సు కోసం సంత్ సేవాలాల్ మహారాజ్ చూపించిన మార్గం అందరికీ ఆదర్శనీయమన్నారు. సేవాలాల్ మహారాజ్ తన బోధనల వల్ల బంజారా జాతి పురోగమించడానికి తో కృషి చేశారని పేర్కొన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో మనమందరం పయనించి ఆయన ఆశయాలను కొనసాగించాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో లో జిల్లా,వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, డిసిహెచ్ఎస్ రవిబాబు, జిజిహెచ్ ఆర్ఎంఓ రమేష్ బంజారా వైద్యులు వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు .



## పల్లా రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించిన తాటికొండ రాజయ్య

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**
హైదరాబాద్ మొయినాబాద్‌లోని జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డిని ఆయన నివాసంలో తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డా. తాటికొండ రాజయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల వెన్ను నొప్పితో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స తీసుకున్న పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన తాటికొండ రాజయ్య, ప్రజాసేవలో మరింత ఉత్సాహంగా కొనసాగాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మాజీ దేవస్థాన చైర్మన్ చేవెల్లి సంపత్, నియోజకవర్గ కోఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్ రెడ్డి పాల్గొన్నారు.

## సమాజ అభివృద్ధిలో కీలకంగా ఉండాలి

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
సమాజాభివృద్ధిలో కమ్మ మహాజన సంఘం కీలకంగా ఉండాలని రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన కమ్మ మహాజన సంఘం కమిటీ సభ్యులు ఆయనను శనివారం కలిశారు. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో కమ్మ సంఘం సభ్యులు కీలకంగా ఉండాలని, ఎక్కడ ఎటువంటి పొరపాట్లు జరగకుండా సంఘ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలన్నారు. ఐక్యంగా ఉంటూ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలన్నారు. రాజకీయాలకు అతీతంగా నూతనంగా ఏర్పడిన కమిటీ పనిచేసి భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కొల్లు రఘు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చావా రాము, వైస్ ప్రెసిడెంట్ కర్ణాటి రమాదేవి, జాయింట్ సెక్రెటరీ వజ్జా శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు, కోలేటి నవీన్, మేదరమెట్ల స్వరూపరాణి, నంబూరి ప్రసాద్, పోతినేని భూమేశ్వర్ రావు, తుమ్మలపల్లి నాగేశ్వరావు, కో అప్షన్ సభ్యులు తాళ్ళూరి మురళీకృష్ణ, బండి రవి కుమార్, నాయకులు వల్లభనేని రామారావు, చిరుమామిళ్ల నాగేశ్వరరావు, జశ్వంత్, చీకటి వెంకట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు

# సేవాలాల్ సన్మార్గాలు ఆచరణీయమైనవి

**- వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి**


**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చూపిన సన్మార్గాలు ప్రతి ఒక్కరికీ ఆచరణీయమని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు.

సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలను శనివారం జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నాగవరం గ్రామ శివారులోని సేవా లాల్ భవన్ లో సాంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించారు.జిల్లాలోని నలుమూలల ఉన్న తాండాల నుండి గిరిజనులు హాజరు కాగా లంబాడి మహిళలు తమ సాంప్రదాయ దుస్తులతో వేడుకలకు హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు గిరిజనులు ఘనంగా స్వాగతం పలికారు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎద్దుల బండి పై ఊరేగింపుగా గిరిజన మహిళలు, యువకులు సాంప్రదాయ నృత్యాలు చేస్తూ స్వాగతం పలికారు.ముందుగా సేవాలాల్ మహారాజ్, మేరమ యాడి దేవతకు మహాబోగ్ (హెూమం) కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, లంబాడి పూజారులు రాజ్ పవార్, బిక్ష్యా నాయక్ తో కలిసి సాంప్రదాయ బద్దంగా హెూమంలో నెయ్యి, కడావ్ ప్రసాదం వేసి నైవేద్యం సమర్పించారు.జిల్లాలోని సమస్త ప్రజలు ఆయురారోగ్యాలు, ధన ధాన్యాలతో వర్థిల్లె విధంగా ఆశీర్వదించాలని ప్రార్థించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో శాసన సభ్యులు మాట్లాడుతూ దేవాలాల్ అందరికీ ఆదర్శప్రాయుడని, జీవ హింస చేయరాదని, అబద్ధం మాట్లాడవద్దు, దొంగతనాలు చేయవద్దు, మాంసాహారం



చేయవద్దని బోధించారని గుర్తు చేశారు. సేవాలాల్ 286వ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని, ఇందుకు రాష్ట్రంలో రూ. 3.00 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. వనపర్తి నియోజకవర్గానికి రూ. 2.68 లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.తన నియోజకవర్గంలో సేవా లాల్ దేవాలయాన్ని నిర్మించేందుకు అదేవిధంగా ఇప్పుడు ఉన్న సేవా లాల్ భవన్ అన్ని వసతులతో పూర్తి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి మాట్లాడుతూ.. దేవతను మెప్పించి చనిపోయిన తన ఎద్దులను, గుర్రాన్ని బతికించుకొని తాను మెరామ యాడికి సేవకుడు అయిన సేవాలాల్ చాలా గొప్ప పుణ్యాత్ముడని కొనియాడారు. దౌర్జన్యానికి వ్యతిరేకంగా బ్రిటిష్ వారితో పోరాటం చేసిన యోధుడని అన్నారు. దొంగతనాలు చేయొద్దు, మాంసాహారం తినొద్దు అని బోధించారని గుర్తు చేశారు. గిరిజనులు కష్టపడే తత్వం గలవారని బి.సి లో ఉన్న బంజారాలను 1956 లో అప్పటి భారత ప్రధాని ఇందిరా గాంధీ ఎస్టీ జాబితాలో చేర్చారని, తద్వారా వారికి ఉద్యోగాలు, పదోన్నతుల్లో రిజర్వేషన్ పొందుతున్నారని అన్నారు.చదువుతోనే అభివృద్ధి సాధించవచ్చని అందువల్ల ప్రతి బంజారాలు చదువుకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఉన్నత చదువులు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ పి. సీతారాం నాయక్, గిరిజన అభివృద్ధి అధికారి బీరం సుబ్బా రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ , మాజీ ఎంపిపి కిచ్చా రెడ్డి, గిరిజన సేవా సంఘం అధ్యక్షుడు చంద్రు నాయక్, గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అర్జున్ నాయక్,మాజీ జడ్పీటిసి హనుమంతు నాయక్, వి. రాధా కృష్ణ, సూర్య నాయక్, కృష్ణా నాయక్, గిరిజన ఉద్యోగులు, గిరిజన మహిళలు, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.



### గోపాల్ పేట మండల ఎస్సీ ఫెడరేషన్ కన్వీనర్‌గా

## కాటిక కురుమన్న ఎన్నిక

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

ఎస్సీ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ బహుజన రమేష్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో మండల ఎస్సీ ఫెడరేషన్ కన్వీనర్ లను నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో... గోపాల్ పేట మండల ఎస్సీ ఫెడరేషన్ కన్వీనర్ గా కాటిక కురుమన్న ను నియమిస్తున్నట్లు జిల్లా కన్వీనర్ బహుజన రమేష్ మరియు శ్రీరంగాపూర్ మండలం కన్వీనర్ జె .పర్వతాలు కలిసి నియమిస్తూ మరియు కొత్తగా నియమించిన కాటుక కురుమన్నను శాలువాతో సన్మానించడం జరిగింది. ఎస్సీ ఫెడరేషన్ ఒక ప్రజా సంఘం అంబేద్కరిజం మరియు కాన్సిరాం యొక్క సిద్ధాంతాలను ముందుకు తీసుకుపోవడమే దీని యొక్క ముఖ్య ఉద్దేశమని జిల్లా కన్వీనర్ బహుజన రమేష్ తెలిపారు. ఈ ఫెడరేషన్ లో అన్ని మతాలను మరియు అన్ని సామాజిక వర్గాలను కలుపుకొని వారి యొక్క సమస్యల పైన ఎస్సి ఫెడరేషన్ ముందుకు తీసుకుపోతుందని శ్రీరంగాపూర్ మండల కన్వీనర్ జె.పర్వతాలు తెలిపారు.వనపర్తి జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో త్వరలోనే పూర్తి స్థాయిలో మండల కన్వీనర్ లను నియమించడానికి ముమ్మరంగా ముందుకు సాగుతున్నామని జిల్లా కన్వీనర్ బహుజన రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎస్సీ ఫెడరేషన్ కన్వీనర్ బహుజన రమేష్, శ్రీరంగాపూర్ మండల ఎస్సీ ఫెడరేషన్ కన్వీనర్ జే. పర్వతాలు, పట్టణ కన్వీనర్ జే వంశీ కుమార్, నూతనంగా ఎన్నికైన కాటుక కురుమన్న(గోపాల్ పేట మండల కన్వీనర్), చిట్యాల కురుమన్న లు పాల్గొన్నారు.

### బంజారా లలో జ్ఞాన జ్యోతిని వెలిగించిన

## మహనీయుడు సేవాలాల్ మహారాజ్

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

ఖమ్మం జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ హాల్ లో జరిగిన శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస రావు పాల్గొని వారిచిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా జయంతి ఉత్సవం జరిపినారు .ఈ కార్యక్రమం ఉద్దేశించి వక్తలు సంత్ సేవాలాల్ మహరాజ్గురు, హింస పాపమని, మత్తు, ధూమ పానం శాపం అని హితవు పలికి బంజారా జాతికే కాదు యావత్తు ఇతర కులాలకు ఆదర్శ పురుసుడయ్యారు. సేవాలాల్ మహరాజ్ ఆనాడు బంజారా జాతి పరువు ప్రతిష్టల గురించి ముందుగానే ఊహించి అహింస సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపారు అని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో న్యాయవాదులు మందడపు. శ్రీనివాస రావు తౌఫిక్ తొండపు వెంకటేశ్వర రావు సుగ్గల వెంకట్ గుప్తా తాళ్లూరి దిలీప్ చౌదరి గద్దల దిలీప్ ఇండియన్ మాల లాయర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మద్రి ప్రకాష్ దారవత్ వీరన్న రవీందర్ నాయక్ ప్రసాద్ నాయక్ వరుణ్ నాయక్ రాందాస్ నాయక్ భూక్యా నాగేశ్వరావు అరవింద్ జైదీప్ కోపిల రవికుమార్ ఇందిర సంధిత దుర్గ హరి నాయక్ వెంక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ మాట్‌కు అర్హత సాధించిన షేక్ అజీమ్

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**



హైదరాబాద్ లోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాయ్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు 2025 జేఈఈ మెయిన్స్ పరీక్షల్లో జేఈఈ మాట్‌కు అర్హత సాధించి నట్లు తెలంగాణా మైనారిటీ రెసిడెన్సియల్ జూనియర్ కళాశాల సెక్రటరీ మొహమ్మద్ ఫహీముద్దీన్ ఖురేషి ఒక ప్రకటన లొ తెలియచేసారు జేఈఈ మెయిన్స్‌లో బార్కస్ విద్యార్థులు అత్యధికంగా 98.4 శాతం మార్కులు సాధించారు తెలంగాణా రెసిడెన్షియల్ కళాశాల లొ మైనారిటీ విద్యార్థుల కు తెలంగాణా ప్రభుత్వం ఐఐటి మరియు జేఈఈ మెయిన్స్ కు ఉచిత ట్యూషన్ అందించి విద్యార్థుల ఉజవ్వలభవిషత్తు దోహదం చేస్తుందని, రాబోయే రోజుల్లో మైనారిటీ విద్యార్థులకు తెలంగాణా ప్రభుత్వం అండగా ఉంటుందని అర్హత సాధించిన విద్యార్థులకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణా రెసిడెన్సియల్ జూనియర్ కళాశాలల సెక్రటరీ మొహమ్మద్ ఫహీముద్దీన్ ఖురేషి బార్కస్ విద్యార్థుల కు శుభాకాంక్షలు తెలిపారు అదేవిదంగా కళాశాల అధ్యాప కులకు అభినందనలు తెలిపారు. ఈ విషయం పట్ల షేక్ అజీమ్ తల్లీ తండ్రులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## ఏపీలో క్యాన్సర్ ఆస్పత్రి

**విజయవాడ, తెలంగాణ ముచ్చట్లు :**

బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రిని మరింత విస్తరిస్తామని ఆస్పత్రి ఛైర్మన్, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ తెలిపారు. ఇందులో భాగంగా ఏపీలోని తుళ్లూరు మరో 8 నెలల్లో ఆస్పత్రిని ప్రారంభిస్తామని చెప్పారు. హైదరాబాద్‌లోని క్యాన్సర్ ఆస్పత్రిలో ఆంకాలజీ యూనిట్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. పీడియాట్రిక్ వార్డు, పీడియాట్రిక్ ఐసీయూను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.క్యాన్సర్ బాధితులు మనోధైర్యంతో ఉంటే కచ్చితంగా కోలుకుంటారని అన్నారు.

# మాల దాసరిలను గ్రూప్-1లో చేర్చాలి

**▸▸మాల దాసరి సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి, అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మన్ రేండ్ల సమ్మయ్య**

**స్టేషన్ ఘనపూర్, తెలంగాణ ముచ్చట్లు :**



మాల దాసరి (హరిదాసుల) వర్గీకరణను సరిచేసి,మాకు న్యాయం చేయాలని మాల దాసరి సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి,అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ రేండ్ల సమ్మయ్య డిమాండ్ చేశారు. రిజర్వేషన్ మార్పుల పేరుతో మాల దాసరి హరిదాసులను అభివృద్ధి చెందిన గ్రూప్-సి లో చేర్చి, వారి హక్కులను హరించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.'సంక్రాంతి ముందు భోగి పండుగ రోజున మేము ఆడే పాడే పాటలతో మాల దాసరిలు హరిదాసులుగా గుర్తింపబడుతుండేవారం.కానీ ఇప్పుడు మాల దాసరులను మాల దాంట్లోని ఉపకులాల్లో విలీనం చేసేశారు.ఇది మాల దాసరి (హరిదాసుల) హక్కులపై జరుగుతున్న అన్యాయానికి స్పష్టమైన ఉదాహరణ" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.'మాల దాసరి (హరిదాసు)లను వేరే ఉపకులాల్లో కలిపే బదులు, సంచార జాతుల్లో ఒక్కటిగా గుర్తించి, మాల దాసరి కుటుంబాలను గ్రూప్-1లో చేర్చే వరకు మా పోరాటం ఆగదని,ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే, పదివేల మంది మాల దాసరి హరిదాసుల వేషధారణలో గాంధీభవన్‌ను ముట్టడిస్తాం" అని రేండ్ల సమ్మయ్య హెచ్చరించారు. ప్రభుత్వం తమ డిమాండ్‌ను పరిష్కరించే వరకు మాల దాసరి (హరిదాసు)ల పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## మందకృష్ణ మాదిగను కలిసిన మాల దాసరి సంక్షేమ సంఘం నాయకులు

**▸▸మాల దాసరిలను గ్రూప్ 1లో చేర్చేందుకు కృషి చేయాలనీ వినతి**

**▸▸మాల దాసరిల వర్గీకరణపై చర్చ**

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు :**



మాల దాసరి (హరిదాసుల)వర్గీకరణపై ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకునేలా కృషి చేయాలనీ తెలంగాణ రాష్ట్ర మాల దాసరి సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు శనివారం మందకృష్ణ మాదిగను కలిసి విన్నవించారు. మాల దాసరి కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను, రిజర్వేషన్ మార్పుల వల్ల వారి హక్కులు కష్టతరమవుతున్నాయని వారికి సంఘ నాయకులు వివరించారు.ఈ సందర్భంగా మాల దాసరి వర్గీకరణపై స్పష్టత ఇచ్చి, హరిదాసులను గ్రూప్-1లో చేర్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ చర్చలో తెలంగాణ రాష్ట్ర మాల దాసరి సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు పాల్గొని మంద కృష్ణతో చర్చించారు. ఈ సమావేశాన్ని విజయవంతం చేసిన సంఘ నాయకులకి స్టేషన్ ఘన్‌పూర్ మాల దాసరి సంక్షేమ సంఘం తరఫున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రేండ్ల సోమయ్య,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరుపల్లి ఐలయ్య, ఉపాధ్యక్షులు ఘనసాల కోటయ్య,రేండ్ల యాదగిరి, తెలకలపల్లి సమ్మయ్య, కోశాధికారి రేండ్ల శ్రీనివాస్, కొవ్వాకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న తుమ్మల తనయుడు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :**




రాష్ట్ర వ్యవసాయ, చేనేత అనుబంధల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యంగ్ డైనమిక్ లీడర్ తుమ్మల యుగంధర్ మానవత్వం చాటుకున్నారు. దమ్మపేట మండలం అంకంపాలెం గ్రామానికి చెందిన కురం బుచ్చమ్మ అనే మహిళకు హార్ట్ స్ట్రోక్ రావడంతో, కుటుంబ సభ్యులు ఆమెను ఖమ్మంలోని ఓ ఆసుపత్రికి తరలించారు, అక్కడ చికిత్స పొందుతున్న ఆమెకు అత్యవసరంగా బ్లడ్ కావాలని వైద్యులు నిర్ధారించారు, దీంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆ విషయాన్ని దమ్మపేట మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు తనయుడు పైడి సాయికుమార్ కు విషయాన్ని తెలియజేయగా ఆయన వెంటనే ఆ విషయాన్ని రాష్ట్ర మంత్రివర్యులు తనయుడు తుమ్మల యుగంధర్ కి విషయాన్ని చేరవేశారు. వెంటనే స్పందించిన తుమ్మల యుగంధర్ ఖమ్మంలో ఏ పాజిటివ్ బ్లడ్ ను నిమిషాల వ్యవధిలో ఏర్పాటు చేయించి, తన మానవత్వాన్ని చాటుకున్నాడు. గుండె సంబంధిత పేషెంట్ కు అత్యవసర సమయంలో సహాయం చేసిన తుమ్మల యుగంధర్ గారికి అటు పేషెంట్ కుటుంబ సభ్యులు, అంకంపాలెం గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు (ఆదివారం) ఇస్లామిక్ బహిరంగ సభ



**- ముఫ్తీ మహ్మద్ అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మీ**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :**

ఇదారా తాలీముల్ ఇస్లాం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 5:30 గం.కు నగర శివారు గొల్లగూడెంలోని మదర్సాలో గొప్ప ఇస్లామిక్ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు మదర్సా కరస్పాండెంట్ ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మీ తెలిపారు. ట్రస్ట్ 8 వార్షికోత్సవ సందర్భంగా జరిగే సభలో.. ఖురాన్ మీ నుండి ఏమి కోరుకుంటుంది..! అనే అంశంపై ప్రముఖ ఇస్లాం ఆధ్యాత్మిక పండితులు మహ్మద్ అబ్దుల్ ఖవీ ప్రధాన ఉపన్యాసం చేస్తారని పేర్కొన్నారు. ఆయనతో పాటు తెలుగు ఆధ్యాత్మిక ప్రసంగ కర్త ముఫ్తీ సులేమాన్ అజ్మల్, మౌలానా సయిద్ అహ్మద్ ఖాస్మీ, మౌలానా ముఫ్తీ మహ్మద్ జలాలుద్దీన్ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని వివరించారు. ఈ సందర్భంగా తమ మదర్సాలో ఖురాన్ కంఠస్థం చేసిన 11 మంది విద్యార్థులకు అతిధుల చేత సన్మానం ఉంటుందన్నారు. సభలో మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఖమ్మంతో పాటు పరిసర ప్రాంతాల ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మీ కోరారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి.



**మెదక్ బ్యూరో తెలంగాణ ముచ్చట్లు :**

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రోడ్డు ప్రమాదాల నివారించుటకు నేషనల్ హైవే మరియు ఆర్ అండ్ బి అధికారులతో శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు కారణాలను అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారిపైన జరిగిన ప్రమాదలు ఓవర్ లోడ్ డ్రైవర్ డ్రింక్ చేసి ఉన్నందున ప్రమాదం జరుగుతాయని, అలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు కాషన్ బోర్డర్స్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి జాతీయ రహదారి అధికారులకు సూచించారు. రోడ్డు పక్కల నో షాపింగ్...నో పార్కింగ్ బోర్డులను ఏర్పాటు తో పాటు ప్రమాద సూచికల హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రైస్ మిల్లులో రేషన్ బియ్యం పట్టివేత

**హసన్‌పర్తి,తెలంగాణ ముచ్చట్లు:**

హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో 325 క్వింటాలు 8,45,000 రూపాయల విలువ గల పిడిఎఫ్ బియ్యం పట్టుకున్నట్లు హసన్ పర్తి పోలీస్ ఇన్స్పెక్టర్ చేరాలు తెలియజేశారు.హసన్ పర్తి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్.రవి అధికారుల ఆదేశాల మేరకు ఈనెల 14వ తేదీ శుక్రవారం రోజున రాత్రి 10 గంటలకు తన సిబ్బంది కరుణాకర్ రాజేందర్ నిరంజన్ తో కలిసి హసన్ పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో దేవన్నపేట గ్రామంలో పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో నమ్మదగిన సమాచారం మేరకు లక్ష్మీ ప్రసన్న రైస్ మిల్లులో అక్రమంగా ప్రభుత్వ ప్రజా పంపిణీ ద్వారా ప్రజలకు సరఫరా చేయు రేషన్ బియ్యం నిల్వ ఉన్నాయని తెలుసుకొని 15వ తేదీ శనివారం రోజున అర్ధరాత్రి లక్ష్మీ ప్రసన్న రైస్ మిల్లు వద్దకు వెళ్లి చూడగా కొందరు గుర్తుతెలియని వ్యక్తులు రైస్ మిల్లులో రేషన్ బియ్యం గోనెసంచుల లో నింపుతూ సీల్ చేసి రైస్ మిల్లు బయట గల లారీలో లోడ్ చేస్తున్నట్లు గమనించిన పోలీసులను చూసిన ఇద్దరు వ్యక్తులు పారిపోతుండగా పట్టుకున్నట్లు హసన్ పర్తి పోలీస్ లు తెలియజేశారు. పట్టుకున్న వారిని విచారించగా కాశ బోయిన మొగిలి తండ్రి లింగయ్య వయసు 47 సంవత్సరంలో కులం యాదవ వృత్తి వ్యాపారం బోర్నపల్లి గ్రామం హుజురాబాద్ మండలం కరీంనగర్ జిల్లా, అముదాపురం సతీష్ సన్నాఫ్ వీరేశం వయసు 37 సంవత్సరాలు కులం ఆరే వృత్తి డ్రైవర్ గ్రామం పంగిడిపల్లి కమలాపూర్ మండలం హనుమకొండ జిల్లాగా గుర్తించారు. కాశ బోయిన మొగిలి దేవన్నపేట గ్రామంలోని లక్ష్మీ ప్రసన్న రైస్ మిల్లును గత ఏడు సంవత్సరముల క్రితం శిబిరాల శ్రీనివాస్ వద్ద లీజు తీసుకొని మూడు సంవత్సరంలో పాటు నడిపి నష్టం రాగా మూసివేసినట్లు రైస్ మిల్లు యజమానికి డబ్బులు చెల్లించవలసి ఉన్నందున అక్రమంగా నైనా డబ్బులు సంపాదించాలని పిడిఎస్ రైస్ ఇతర రాష్ట్రాలకు తరలించి ఎక్కువ సంపాదించవచ్చునని పరారీలో ఉన్న ముగ్గురు నిందితుల ద్వారా చుట్టుపక్కల గ్రామాలలో ప్రజల వద్ద నుండి రేషన్ బియ్యం ను తక్కువ ధరకు సేకరించి వాటిని రైస్ మిల్లుకు తీసుకువచ్చి ఎక్కువ ధరకు అమ్ముకోవచ్చని ఉద్దేశంతో లారీలో లోడ్ చేయుచుండగా పట్టుకున్నట్లు తెలిపారు. రేషన్ బియ్యం గల గోనెసంచులను లెక్కించగా 650 బస్తాలు 325 క్వింటాలు ఎనిమిది లక్షల 45 వేల రూపాయల విలువ ఉంటుందని పేర్కొన్నారు. ఏపీ 16 టీవీ 9747 నంబరు గల లారీని, ఏపీ 15 ఏఎస్ 1109 నంబర్ గల మోటార్ సైకిల్ ఒక ఫోను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## సీఎం రేసులో ఉన్నది వీరే..

మొదటిపేజీ తరువాయి

పరిగణనలోకి తీసుకో వాలని బీజేపీ భావిస్తోంది. ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేష్ వర్మ పేరు ఈ రేసులో ప్రముఖంగా వినిపిస్తోంది. ఢిల్లీ బీజేపీ మాజీ అధ్యక్షులు విజేందర్ గుప్తా, సతీష్ ఉపాధ్యాయలతో పాటు సీనియర్ నేతలు పవన్ శర్మ, మంజీందర్ సింగ్ సిర్సా, అశిష్ సూద్, మహిళా నేతలు శిఖా రాయ్, రేఖా గుప్తా పేర్లు కూడా ప్రస్తావనలో ఉన్నాయి. ఇక, కొత్తగా ఎమ్మెల్యేలుగా నెగ్గిన కర్నైల్ సింగ్, రాజ్‌కుమార్ భాటియా పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయని పార్టీ వర్గాలు తెలుపుతున్నాయి. అలాగే.. హ్యాట్రిక్ ఎంపీ మనోజ్ కుమార్ తివారీ (సింగర్), కేంద్ర మంత్రి హర్ష్ మల్హోత్రా పేర్లను కూడా బిజేపీ పెద్దలు పరిశీలిస్తున్నట్లు సమాచారం.ముఖ్యమంత్రి ఎంపిక విషయంలో బీజేపీ జాతీయ నాయకత్వం ఇప్పటికే ఢిల్లీ బీజేపీ వర్గాలతో సంప్రదింపులు జరుపుతోంది. ముఖ్యమంత్రి రేసుతో పాటు కేబినెట్ కోసం పలువురి పేర్లతో కూడిన జాబితాను పరిశీలిస్తోంది. ఆమ్ ఆద్మీ పార్టీది అవినీతి ప్రభుత్వంగా పేర్కొంటూ బీజేపీ ప్రచారం చేస్తూ కేజ్రీవాల్ బృందాన్ని గద్దె దించింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపికలో కుల సమీకరణతో పాటు 'క్లీన్ ఇమేజ్'ను కూడా పరిగణనలోకి తీసుకుంటోందని సమాచారం. బీజేపీ అగ్రనేత, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటన నుంచి రాగానే బీజేపీ అగ్రనేతలతో సమావేశమై ఈ అంశంపై చర్చించనున్నారు. అలాగే సోమవారం లేదా మంగళవారం బీజేపీ సమావేశం జరగనుంది. ఆ సమావేశం తర్వాత ముఖ్యమంత్రి ఎంపికపై స్పష్టమైన ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఈ నెల 19 లేదా 20వ తేదీన ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనున్నట్లు సమాచారం.

## మద్యం మత్తులో డ్రైవింగ్..

మొదటిపేజీ తరువాయి

దిగి ముగ్గురు పరార్ అయినట్లు సమాచారం. కార్‌ను ప్రస్తుతం పోలీసులు సీజ్ చేసిట్లు తెలుస్తోంది. నెంబర్ ప్లేట్ ఆధారితంగా పోలీసులు విచారణ చేస్తున్నారు. కారు ఓనర్ పేరు సయ్యద్ యూసఫ్ అలీగా గుర్తించారు.2022 కూడా ఈ కారు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో కూడా పట్టుబడినట్లు తెలుస్తోంది. ఇప్పటికి చలానా కట్టలేదు. కారు డివైడర్‌ను ఢీకొట్టగానే ఎయిర్ బెలూన్స్ తెరుచుకున్నాయంటే ఎంత వేగంగా వచ్చారో అర్థం చేసుకోవచ్చు. ఆ కారు ముందు భాగం అంతా నుజ్జు నుజ్జు అయింది. టైర్లు కూడా ఊడిపోయాయి. ఈ ఘటనలో గాయాలుపాలైన మైనర్లు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ఇక స్థానికుల సహాయంతో కారును పక్కకు తీసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు పోలీసులు.

# స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు పెట్టాలి

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :**



కుల గణన ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి సామాజిక వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ వెంటనే అసెంబ్లీలో బిల్లు పెట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మం నగరంలోని సిపిఎం జిల్లా కార్యాలయం సుందరయ్య భవనంలో సిపిఎం జిల్లా కమిటి, మండల కార్యదర్శుల సంయుక్త సమావేశం పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయటం వలన ఉపయోగం ఉండదన్నారు. చట్టం చేయటం ద్వారానే బిసిలకు న్యాయం జరుగుతుందన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు రాజకీయ ప్రయోజనం కోసం కుల గణనను వ్యతిరేకిస్తున్నాయని చెప్పారు. బిసిలకు అన్యాయంలి చేస్తున్నది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమన్నారు. రాజ్యాంగం ప్రకారం జనాభా లెక్కలు, కుల గణన చేపట్టాల్సిన బాధ్యత కేంద్రానిదే అన్నారు. బిజెపి నాయకులు ఇక్కడ బిసిల గురించి మొసలి కన్నీరు కార్చటం కాదు, బిసిలపై నిజంగా ప్రేమ ఉంటే నరేంద్ర మోడీని ఒప్పించి దేశవ్యాపితంగా కుల గణన చేపట్టాలని ఆయన సవాల్ చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ మిర్చి రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని, క్వింటాల్‌కు కనీసం 25 వేల రూ.లు ఇచ్చి కొనుగోలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలు కోసం వచ్చే బడ్జెట్‌లో తగిన విధంగా నిధులు కేటాయించాలన్నారు.

బడ్జెట్‌లో నిధులు యివ్వకుంటే ప్రభుత్వానికి నిరసనలు తప్పవన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, కళ్యాణం వెంకటేశ్వరరావు, బండి రమేష్, వై.విక్రమ్, భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, డివిజన్ కార్యదర్శులు మడుపల్లి గోపాల్‌రావు, శీలం సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 96 42 లక్షల మంది విద్యార్థులకు బోర్డు పరీక్షలు షురూ..

మొదటిపేజీ తరువాయి

సుమారు 50 వేల మంది, 12వ తరగతి విద్యార్థులు దాదాపు 10 వేల మంది పరీక్షలకుపైగా విద్యార్థులు హాజరుకానున్నారు. వీరిలో 80 శాతం మంది విద్యార్థులు గ్రేటర్ హైదరాబాద్‌లోనే ఉన్నారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి పదో తరగతి విద్యార్థులు దాదాపు 40 వేలు, 12వ తరగతి విద్యార్థులు 12 వేల మంది వరకు ఉన్నారు.కాగా ఇప్పటికే సీబీఎస్ఈప్రాక్టికల్ పరీక్షలు జనవరిలో ముగియగా.. 10వ తరగతి, 12వ తరగతికి సంబంధించిన థియరీ పరీక్షలు ఫిబ్రవరి 15 నుంచి ప్రారంభమయ్యాయి. ప్రాక్టికల్/ప్రాజెక్ట్/ఇంటర్నల్ అసెస్‌మెంట్‌కు సంబంధించి మార్కులను అప్‌లోడ్ చేసేటప్పుడు పాఠశాలలు కొన్నిసార్లు తప్పులు చేస్తున్నాయని, ఈ సారి ఈ విధమైన తప్పులు చోటు చేసుకోకుండా..

ఆయా పాఠశాలలకు ప్రాక్టికల్, ప్రాజెక్ట్, అంతర్గత మూల్యాంకనం, థియరీ పరీక్షలను సజావుగా నిర్వహించడంలో సహాయపడటానికి సబ్జెక్టుల జాబితా సమాచారం వివరాలను కూడా బోర్డు ఇప్పటికే వెల్లడించిన సంగతి తెలిసిందే.సీమ్యాట్ 2025 తుది ఫలితాలు విడుదల.. స్కోర్ కార్డ్ డౌన్‌లోడ్ కోసం ఇక్కడ క్లిక్ చేయండి కామన్ మేనేజ్‌మెంట్ అడ్మిషన్ టెస్టు (సీమ్యాట్) 2025 తుది ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీయే) విడుదల చేసింది. మొత్తం 74,012 అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 63,145 అంటే 85.32 శాతం మంది పరీక్షకు హాజరయ్యారు. జనవరి 31వ తేదీన ప్రాథమిక కీ విడుదలైంది. జనవరి 2 వరకు అభ్యంతరాలు స్వీకరించింది. పరీక్ష రాసిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో అప్లికేషన్ నెంబరు, పుట్టిన తేదీ వివరాలు నమోదు చేసి స్కోర్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దేశవ్యాప్తంగా జనవరి 25న 107 నగరాల్లో రెండు షిఫ్టుల్లో ఆన్‌లైన్ విధానంలో ఈ పరీక్ష జరిగిన సంగతి తెలిసిందే.

# జనాభా ప్రకారమే బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

- విద్యా, ఉపాధి, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లకు మూడు వేర్వేరు బిల్లులను పెట్టాలి
- ఖమ్మంలో బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత
- కేసీఆర్ సైన్యాన్ని కట్టడి చేయడం ఎవరికీ సాధ్యం కాదు
- బీఆర్ఎస్ నాయకులు లక్కినేని సురేందర్ ను ఖమ్మం జైలులో పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పిస్తామనడం దారుణమని, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. శనివారం నాడు తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బీసీ సంఘాలతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... ప్రభుత్వం ఇచ్చిన తప్పుడు లెక్కల ప్రకారం చూసినా రాష్ట్రంలో బీసీలు 46 శాతం ఉన్నారని, రీ సర్వే చేయడంతో మరో 1.5 లేదా 2 శాతం బీసీల జనాభా పెరుగుతుందని తెలిపారు. అంటే మొత్తం బీసీల జనాభా దాదాపు 48 శాతం ఉంటుందని అంచనా వేశారు. 48 శాతం బీసీలు ఉంటే... ఏ ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్లు ఎలా కల్పిస్తారు ? అని ప్రశ్నించారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ ఈ మూడు రంగాలకు కలిపి ఒకే బిల్లు పెడితే న్యాయపరమైన చిక్కులు వస్తాయని అభిప్రాయపడ్డారు. ఏ ఒక్క అంశంపై అయినా ఎవరైనా కోర్టుకు వెళ్తే మొత్తం బిల్లు చెల్లకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మూడు రంగాలకు సంబంధించి వేర్వేరు బిల్లులను పెట్టాలని డిమాండ్ చేశారు. ముస్లింలు, బీసీలకు కలిపి మొత్తం 56 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రతిపాదించారు. రిజర్వేషన్ల విషయంలో హిందువులు, ముస్లింలకు మధ్య బీజేపీ చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తోందని ధ్వజమెత్తారు. ముస్లింల జనాభా ఎంత ఉంటే అంత రిజర్వేషన్లు కల్పించాలని, ముస్లింల పేరు చెప్పి ఆయా వర్గాల మధ్య పంచాయతీ పెట్టవద్దని సూచించారు. గ్రామాల వారీగా ఏ కులంలో ఎంత జనాభా ఉందో ప్రభుత్వం బయటపెట్టాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఇప్పటి వరకు ప్రభుత్వం బయపెట్టలేదని, దాన్ని కూడా వెంటనే బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. తద్వారా లెక్కలు సరైనవా కావా అన్నది ప్రజలు తేల్చుకోగలుగుతారని తెలిపారు. సర్వే లో పాల్గొని వారికి మరోసారి అవకాశం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, రీ సర్వేకు సంబంధించి విస్తృతంగా ప్రచారం చేయాలని , టోల్ ఫ్రీ నెంబరులో ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ బీసీల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిందని, అందులో భాగంగానే బీఆర్ఎస్ పార్టీ పదవుల్లో బీసీలకు 51 శాతం అవకాశాలు కల్పిస్తున్న దని గుర్తు చేశారు. 2014 సమగ్ర కుటుంబ సర్వే ద్వారా తేలిన జనాభా ప్రకారం నిధులు ఖర్చు చేసుకున్నామని చెప్పారు. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ ఉంటే అభివృద్ధిలో భారత్ ఎప్పుడో అమెరికాను దాటిపోయేదని అభిప్రాయ పడ్డారు. తెలంగాణ జాగృతి సంస్థ బీసీలకు న్యాయం కోసం పోరాటం చేస్తుందని, సామాజిక దృక్పథంతో పనిచేస్తున్న సంస్థ తెలంగాణ జాగృతి అని చెప్పారు. జాగృతి పోరాటాల వల్లనే అసెంబ్లీలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు, బతుకమ్మ పండగకు రాష్ట్ర హోదా సాధ్యమయ్యిందని గుర్తు చేశారు.

**అక్రమ కేసులకు తలొగ్గేదే లేదు.. కాంగ్రెస్ లవైఫల్యాలను ఎండగడుతూనే ఉంటాం**



ఏ కారణం లేకుండా బీఆర్ఎస్ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న నాయకులను టార్గెట్ చేస్తున్నార బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసి జైలుకు పంపించిన బీఆర్ఎస్ కార్యకర్త లక్కినేని సురేందర్ ను ఖమ్మం జైలులో శనివారం నాడు ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ... ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నదని మండిపడ్డారు. అక్రమ కేసులతో కేసిఆర్ సైన్యాన్ని కట్టడి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని, కానీ కెసిఆర్ ని, కెసిఆర్ సైన్యాన్ని కట్టడి చేయడం ఎవరికి సాధ్యం కాదని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రశ్నించకుండా తమను ఆపలేరని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలన్ని, మోసాలన్నీ ప్రజల మనసుల్లోకి వెళ్లిపోయాయని, రైతులు, విద్యార్థులు, మహిళలతో పాటు అన్ని వర్గాలు ప్రభుత్వంపై గుర్రుగా ఉన్నాయని తెలిపారు. 14 నెలల పాలనలో రాష్ట్రానికి ఒరగబెట్టిందేమీ లేదని అందరికీ తెలిసిపోయిందని, ఆ భయంతోనే ఎవరిని పడితే వాళ్లను కేసులు పెట్టి జైల్లో వేస్తున్నారని చెప్పారు. గ్రామ సభల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకు సురేందర్ పై అక్రమ కేసు నమోదు చేసి జైలు పంపారని, ప్రభుత్వం నడపడం చేత గాక, పథకాలు అందించడం చేతకాక వైఫల్యాలను కప్పిపెట్టుకుంటామంటే కుదరదని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేంత వరకు వెంట పడుతూనే ఉంటామ, అక్రమ కేసులకు తలొగ్గేదే లేదని, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని తేల్చిచెప్పారు.

# కిసాన్ మేళాలో ఆకట్టుకున్న వినూత్న ఆగ్రోటిక్ సేంద్రీయ ఉత్పత్తులు



**నెల్లూరు,తెలంగాణ ముచ్చట్లు :**
నెల్లూరు వ్యవసాయ పరిశోధన స్థానంలో శుక్రవారం నిర్వహించిన కిసాన్ మేళా లో వినూత్న ఆగ్రోటెక్ ఎల్ ఎల్ పి వారి ఉత్పత్తులైన సేంద్రియ ఎరువులు తద్వారా మేలైన యాజమాన్య పద్ధతులను రైతుల దరి చేర్చడమే లక్ష్యంగా నిర్వహించిన కిసాన్ మేళాలో భాగంగా రైతన్నలను ఆకట్టుకు న్నాయి. ఈ కార్యక్రమంలో వినూత్న ఆగ్రోటెక్ మ్యూజియం శ్రీనివాస్ రెడ్డి, మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ బిల్లా రాజేష్ యాదవ్, ధన్ లా, నెల్లూరుఎస్ ఓ .సి హెచ్ వేణు, కావలి వై రామకృష్ణ, ఎస్ ఎస్ ఓ . శ్రీకాళహస్తి, గూడూరు ఎస్ ఓ .వినాయక కుమార్, కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. కిసాన్ మేళా ఎంతో ప్రయోజనకంగా సాగింది. ఆధునిక సాంకేతికత లాభసాటి వ్యవసాయం నిదానంతో వినూత్న ఆగ్రోటిక్ ఎల్ ఎల్ పి, సంస్థ ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో వినూత్న ఆగ్రోటిక్ ఏర్పాటుచేసిన స్టాల్స్ ఆధునిక పరికరాలు అన్నదాతల్లో కొత్త ఆలోచనలు రేపించాయి. రైతు సోదరులకు సమగ్ర వ్యవసాయ విధాన నమూనాను ఏ ఆర్ ఎస్ ప్రాంగణంలో శాస్త్రవేత్తల పరిశీలనకు ఉంచారు. ప్రస్తుత తరుణంలో రైతుకు ఇదంతా ప్రయోజకరమని శాస్త్రవేత్తలు చెప్పారు. లాభసాటి వ్యవసాయం చేకూరేలా వినుత్న వారి సేంద్రియ ఎరువులు ఎంతో ఉపయోగకరమన్నారు.
పంటలకు ఏ తెగులు వచ్చినా ఏ మందులు ఎంత మోతాదులో వాడాలన్న వివరాలు, ఎరువుల పిచికారి తదితర అంశాలపై వివరించారు. పంటల తెగుళ్ల తట్టుకుని అధిక దిగుబడి సాధించింది వినూత్న అగ్రి టెక్ ఎల్.ఎల్. పి వారి ఉత్పత్తులైన సేంద్రియ ఎరువులనురైతు సోదరులు వాడటం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చు అన్నారు.రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ సి ఎం ఎస్ జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ , టర్బో కే జి ఎఫ్6, రోషిని, ఉజ్వల్ , త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (జెడ్33%+ఎస్15%), అవనీ న్యూట్రిసోల్ కే ఎం ఎస్-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, రైతు సోదరులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వైఫల్యాల కారణంగానే నీటి ఎద్దడి

మొదటిపేజీ తరువాయి
సాగు కోసం భూగర్భజలాల నిల్వ స్థిరంగా ఉండి, తాగునీటి భద్రత సైతం పెరిగింది. అన్నదాతలకు పంటల సాగుకు సౌకర్యాలు అదే స్థాయిలో పెరిగాయి. కానీ, కేవలం 14 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో బీఆర్ఎస్ తెచ్చిన ఈ వ్యవస్థ అస్తవ్యస్తం అవుతోంది.రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భజలాల గణనీయంగా తగ్గడం నిజంగా ఆందోళనకరం. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతో రెండు మీటర్లకు పైగా భూగర్భజలాలు పడిపోయాయి. యాదాద్రి భువనగిరిలో 2.71 మీటర్ల భారీ తగ్గుదల నమోదైంది. మరోవైపు రంగారెడ్డి, మహబూబ్నగర్, ఇతర జిల్లాల్లోనూ భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భజలాల తగ్గుతున్నాయి. 120 కిలోమీటర్ల పొడవున గోదావరి పూర్తిగా నీరులేకుండా ఎండిపోతున్నది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్వహణ వైఫల్యం వల్ల గోదావరిలో నీటి ప్రవాహం తగ్గిపోయింది. మేడిగడ్డ సహా ప్రాజెక్టు నీటి భద్రతను కాపాడటంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని' హరీష్ రావు ఆరోపించారు.రాష్ట్ర ప్రజలకు తాగునీటిని అందించిన మిషన్ భగీరథ రేవంత్ రెడ్డి పాలనతో పూర్తిగా కుంటుపడింది. తెలంగాణ ప్రజలు మళ్లీ బోర్లపైనే ఆధారపడాల్సిన పరిస్థితి తలెత్తింది. తాగునీటి కోసం ఎక్కువ మోటార్లు నడపాల్సి రావడం వల్ల కరెంట్ బిల్లులు పెరిగి ప్రజల జేబుకు చిల్లు పడి వారిపై ఆర్థిక భారం పెరుగుతోందన్నారు. కాంగ్రెస్ 14 నెలల పాలన తెలంగాణను నీటి సంక్షోభం వైపు నెట్టిందని, బలమైన నీటిపారుదల వ్యవస్థను తన నిర్లక్ష్యంతో కాంగ్రెస్ పతనం చేస్తోందన్నారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలు గణనీయంగా తగ్గిపోతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి నీటి పరిరక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. లేకపోతే రాబోయే నెలల్లో రాష్ట్రం మొత్తం మరింత తీవ్రమైన నీటి కొరతను ఎదుర్కోవాల్సి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# బహిరంగ సభకు రాహుల్

మొదటిపేజీ తరువాయి
ఖరారు అయిందో అంతే వేగంగా రద్దు అయింది. రేవంత్ రెడ్డి పలు పార్టీ పరమైన అంశాలను కూడా రాహుల్ గాంధీతో చర్చించినట్లుగా తెలుస్తోంది. పార్టీ కార్యవర్గం ఏర్పాటు, మంత్రివర్గ విస్తరణ అంశాలపై చర్చించారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్గా దీపాదాస్ మున్షీని తప్పించి.. మీనాక్షి నటరాజన్ ను నియమించిన రోజునే.. రాహుల్ గాంధీకి రేవంత్ రెడ్డి అపాయింట్ మెంట్ ఇవ్వడం కీలకంగా మారింది.అలాగే.. ప్రస్తుతం ఖాళీ కానున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కోటా అభ్యర్థుల ఎంపికై కూడా రాహుల్ గాంధీతో సీఎం చర్చిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే.. త్వరలో సూర్యాపేట, గద్వాల్ జిల్లాల్లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలు నిర్వహించనున్నారు. రాష్ట్రంలో కుల గణన సర్వే పూర్తి అయిన సందర్భంగా సూర్యాపేటలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఈ సభకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఆహ్వానించనున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాహుల్ గాంధీ వీలును బట్టి సభ ఏ తేదీన నిర్వహించాలో త్వరలోనే నిర్ణయిస్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.కాంగ్రెస్ సీనియర్ నేత, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో కూడా సీఎం రేవంత్ రెడ్డి భేటీ అవ్వనున్నట్లు తెలుస్తోంది. ఎస్సీ కుల వర్గకరణ అమలుపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం నేపథ్యంలో రాబోయే రెండు నెలల్లో జోగులాంబ గద్వాల జిల్లా లేదా మెదక్ జిల్లాలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. ఈ సభకు కాంగ్రెస్ సీనియర్ నేత మల్లికార్జున ఖర్గేను ఆహ్వానించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. త్వరలో తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ రెండు బహిరంగ సభల ద్వారా పంచాయతీ ఎన్నికలలో సత్తా చాటాలనే నేపథ్యంలో తమ నిర్ణయాలను ప్రజల్లోకి బలంగా తీసుకుని వెళ్లే యోచనలో తెలంగాణ ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది

# 'తండేల్' ఘన విజయం

**సినిమా, తెలంగాణ ముచ్చట్లు :**
గొప్ప గౌరవాన్ని తీసుకొచ్చింది. సినిమాలోని ప్రతి ఎలిమెంట్ ని ఆడియన్స్ ఎంజాయ్ చేయడం చాలా ఆనందాన్ని ఇస్తోంది: బ్లాక్ బస్టర్ డైరెక్టర్ చందూ మొండేటియువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య, సాయి పల్లవి మ్యూజికల్ బ్లాక్ బస్టర్ 'తండేల్'. చందూ మొండేటి దర్శకత్వంలో మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో గీతాఆర్ట్స్ బ్యానర్పై ఫ్యాషనేట్ ప్రొడ్యూసర్ బన్నీవాసు ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. భారీ అంచనాలతో ఫిబ్రవరి 7న ప్రపంచ వ్యాప్తంగా విడుదలై ఈ చిత్రం అన్ని చోట్ల దుల్లగొట్టే రెస్పాన్స్ తో బ్లాక్ బస్టర్ సక్సెస్ ని సొంతం చేసుకుంది. ప్రేక్షకులు, అభిమానులు, విమర్శకులు సినిమాపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించిన 'తండేల్' హౌస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా దర్శకుడు చందూ మొండేటి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలల్ని పంచుకున్నారు.ఈ సినిమా కథ అల్లు అర్జున్ సిగ్నేచర్ కోసం మొదలై యిందని విన్నాం ?పాక్ జైలులో ఒక సెంట్రి అల్లు అర్జున్ ఫ్యాన్. వాళ్ళు మన తెలుగు సినిమాలు గట్టిగా చూస్తారు. 22 మంది మత్స్యకారులు ఈ ఇన్సిడెంట్ గురించి చెప్పారు.

**ఇది బియోపిక్ అనుకోవచ్చా ?**
-లేదండీ. వాస్తవిక సంఘటనలతో కూడుకున్న కాల్పనిక ప్రేమకథ. ఇందులో ఇన్సిడెంట్ వాస్తవం. మత్స్యలేశ్యం నుంచి గుజరాత్ వెళ్ళడం అక్కడ నుంచి పాక్ సరిహద్దుల్లో దొరకడం, వారి కోసం పోరాటం.. ఇదంతా వాస్తవం. దానికి ఒక అందమైన ప్రేమకథ అల్లాం. అందుకే రియల్ పేర్లు పెట్టలేదు.
-మొదట ఈ కథ విన్నప్పుడు పాక్ నేపథ్యంలో చేద్దామని అనుకున్నాను. కానీ అలోచించగా చూస్తే ఇందులో బ్యూటీఫుల్ ఎమోషన్ వుంది. ఈ ప్రేమకథలో ఎడబాటు, విరహం చాలా ప్రత్యేకం. ఇద్దరు ప్రేమికులు ఒక విషయాన్ని కమ్యునికేట్ చేయాలంటే నెల రోజులు ఆగాలి. ఈ పాయింట్ నాకు చాలా ఎక్సయిటింగ్ గా అనిపించింది. అందుకే మెదట నుంచి ఈ సినిమా మేము ఎమోషనల్ లవ్ స్టోరీ అనే ప్రమోట్ చేశాం. ఇది ప్యూర్ లవ్ స్టోరీ.

**పాక్ జైలు ఎపిసోడ్స్ ట్రిమ్ చేశారా ?**
-ఈ సినిమాఎంతసేపు చెబితే ఆడియన్స్ కి కనెక్ట్ అవుతుందనే అంశంపై మా టీం అంతా చాలా క్లారిటీగా వున్నాం. కొంతమంది ఆడియన్స్ పాక్ ఎపిసోడ్ ఇంకా వుంటే బావున్ననే ఫీలింగ్ ని ఎక్స్ ప్రెస్ చేశారు. ప్రతి ఎలిమెంట్ కి ఆడియన్స్ చాలా కనెక్ట్ అయ్యారు.చైతుతో తెనాలి రామకృష్ణుడు బయోపిక్ ఎనౌన్స్ చేశారు కదా.. ఏఎన్ఆర్ క్యారెక్టర్ కి చైతు సరిపోతారని ఎప్పుడు అనిపించింది ?
-చైతు చాలా సిన్సియర్. ఆయన సినియర్ గా ఎఫర్ట్ పెట్టారు కాబట్టే తండేల్ సక్సెస్ కి మించినన ప్రశంసలు ఆయన నటనకి వస్తున్నాయి. తెనాలి రామకృష్ణుడు క్యారెక్టర్ లో కూడా ఆయన అద్భుతంగా ట్రాన్స్ ఫర్మేషన్ అవ్వగలరు. అలాంటి సినిమా ఆయన చేయాలని దర్శకుడిగా స్నేహితుడిగా నా కోరిక.

**తండేల్ లో చైతు గారి ఎమోషనల్ సీన్స్ చేసేటప్పుడు మీ ప్రిపరేషన్ ఎలా వుండేది ?**
-ఇందులో ప్రతి షాట్ నా బ్రెయిన్ లో వుంది. ప్రతిది ఓ కొలమానం లోనే చేశాను. పెళ్లి కార్డ్ సీన్ లో కేవలం అతనికి మాత్రమే తెలిసేలా కళ్ళని చూపించాం. అక్కడ నుంచి ప్రతి షాట్ డిజైన్ చేశాం. ఆ సీన్ కి థియేటర్ మొత్తం ఊగిపోయింది.

**పాక్ ఎపిసోడ్స్ కి సెన్సార్ సమస్యలు వచ్చాయా?**
-చాలా వచ్చాయి. గ్లింప్స్లో జెండా చూపించడానికే ఒప్పుకోలేదు. డైలాగ్స్, మ్యుట్స్, విజువల్ కట్స్ చాలా వున్నాయి.

# రహదారి భద్రత - అందరి బాధ్యత

**సిద్దిపేట, తెలంగాణ ముచ్చట్లు :**
రోడ్డుపై ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, ఇది అందరి బాధ్యత అని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేఖర్ రావ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ ఆధ్వర్యంలో నేడు శ్రీ రాచపూడి నాగభూషణం కళాశాల ,బద్వేల్లో రహదారి భద్రతా అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేఖర్ రావ్ ప్రతి ఒక్కరూ రహదారి భద్రత పైన అవగాహన కలిగి ఉండాలని, రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఇదే సరైన మార్గమని ఆయన విద్యార్థులకు సూచించారు. 18 సంవత్సరాల లోపు వయసు గల ఎవరు డ్రైవింగ్ చేయరాదని చెప్పారు. డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరికి లైసెన్స్ తప్పనిసరి అన్నారు. అత్యధిక మరణాలు రోడ్డు ప్రమాదాల వల్లే జరుగుతున్నాయని , కుటుంబంలో ఒకరి మరణం అందరినీ బాధిస్తుందని అందుకే డ్రైవింగ్ చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని ఆయన తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ఇది చట్టరీత్యా నేరమని బద్వేల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాజగోపాల్ విద్యార్థులకు తెలిపారు. ఇద్దరు కంటే ఎక్కువ మంది టు వీలర్ పైన వెళ్లకూడదని, ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని ఆయన కోరారు.
రోడ్డు భద్రత పైన అందరికీ అవగాహన ఉండాలని అందుకే ఈ సమాచారాన్ని ప్రతి ఒక్కరికి చేరవేయాలని ఆయన విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాచపూడి నాగభూషణం కళాశాల పరిపాలన అధికారి రాచపూడి సాయి కృష్ణ, ప్రిన్సిపల్ సత్యనారాయణ, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మన వీధిని శుభ్రంగా ఉంచుకోవాలనే సంకల్పం అందరిలో ఉండాలి

**పత్తికొండ, తెలంగాణ ముచ్చట్లు :**
అందరి భాగస్వామ్యంతో మన పత్తికొండ మండలం దూదెకొండ గ్రామం శుభ్రమైన గ్రామంగా తయారు చేసుకుందాం అని పంచాయతీ సెక్రెటరీ సాలేహ బొఖియా పేర్కొన్నారు..శనివారం పత్తికొండ మండల కేంద్రంలో దూదేకుల గ్రామంలో "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమం పంచాయతీ సెక్రెటరీ సాలేహ బొఖియా ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి సర్పంచ్ ముజ్జు రెహ్మాన్, ఎంపీటీసీ రంగన్న, పాల్గొన్నారు "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" ర్యాలీ ని ప్రారంభించి, ర్యాలీ లో పాల్గొన్నారు.అనంతరం స్కూల్ కి ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో అధికారులతో కలిసి చెత్తను ఊడ్చి శుభ్రం చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పంచాయతీ సెక్రెటరీ సాలేహ బొఖియా మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు.. ప్రతి నెల ఒక్కొక్క థీమ్ తో ఈ కార్యక్రమం జరుగుతోందన్నారు. తడి చెత్త, పొడి చెత్త లను వేరు చేయడం పై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఈ కార్యక్రమం చేయబడుతున్నామని చెత్తను బయట పడేయకుండా ప్రతి ఇంట్లో తడి, పొడి చెత్తలను వేరు చేసి సంబంధిత డస్ట్బిన్ లలో వేసి పారిశుధ్య కార్మికులు ఇంటింటికి వచ్చినపుడు అందజేయాలని పంచాయతీ సెక్రెటరీ సాలేహ బొఖియా ప్రజలను కోరారు. తడి, పొడి చెత్తలను వేరు చేస్తేనే ప్రాసెసింగ్ చేయొచ్చన్నారు. సేకరించిన చెత్తను చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల్లో కంపోస్టు, వర్మీ కంపోస్ట్ ఎరువులను తయారు చేసి వాటిని అమ్మి సంపద సృష్టిస్తారన్నారు.. ఈ విధంగా చేయడం ద్వారా మన ద్వారా ఏర్పడిన చెత్తను మనమే సంపద లాగా సృష్టించడం జరుగుతోందన్నారు ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, ఏఎన్ఎంలు అంగన్వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు, పాల్గొనడం

# కిరణ్ రాయల్ ను వదిలేది లేదు

తిరుపతి, తెలంగాణ ముచ్చట్లు
జనసేన నేత కిరణ్ రాయల్ పై లక్ష్మి సంచలన కామెంట్స్ చేశారు. ఇటీవల కిరణ్ రాయల్ పై లక్ష్మి అనే మహిళ ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత కిరణ్ రాయల్ కూడా వాటిని ఖండించారు. అయితే లక్ష్మిని ఇటీవల జైపూర్ పోలీసులు అరెస్ట్ చేసి, కోర్టు బెయిల్ ఇచ్చిన అనంతరం విడుదల చేశారు. శనివారం తిరుపతికి వచ్చిన లక్ష్మి మీడియా సమావేశం నిర్వహించి సంచలన విషయాలు వెల్లడించారు. ఈ ఆరోపణలు ప్రస్తుతం ఏపీలో దుమారం రేపుతున్నాయి.లక్ష్మి మాట్లాడుతూ.. తనను దౌర్జన్యంగా జైపూర్ పోలీసులు అరెస్ట్ చేశారని, లోకల్ పోలీసులు లేకుండా అరెస్ట్ చేయడం దారుణమన్నారు. ఒక వెధవను వెధవా అని నిరూపించేందుకు ఇన్ని ఇబ్బందులు ఉంటాయని, తనకు ఇప్పుడే తెలిసిందన్నారు. తనను అరెస్ట్ చేసి జైపూర్ పోలీసులు కోర్టు ముందు హాజరుపరిస్తే, 41 ఏ నోటీసులు ఇచ్చారా అంటూ జడ్జి అడిగిన ప్రశ్నకు పోలీసుల వద్ద సమాధానం లేదన్నారు. తనను జైపూర్ పోలీసుల ద్వారా కిడ్నాప్ చేయాలని ప్రయత్నించారని ఆమె విమర్శించారు.వైసీపీ నాయకుల మద్దతు ఉందని కిరణ్ రాయల్ చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదన్నారు. పోలీసులు అరెస్ట్ చేసిన సమయంలో తనకు ఉన్న ఏకైక ప్రాపర్టీని అమ్ముకొని బెయిల్ పొందానన్నారు. అబ్దుల్ ఘనీ తన గురించి చెబుతున్న ఆరోపణల్లో నిజం లేదని, ఆటోడ్రైవర్ కు ముందు కిరణ్ రాయల్ అనుచరుడిగా ఘనీ ఉన్నట్లు ఆమె తెలిపారు. కిరణ్ రాయల్ ఏమి చెప్పినా చెల్లిపోతుందని అనుకుంటున్నాడని, ఇక్కడ ఎవరూ అంత అమాయకులు లేరన్నారు.తనతో కిరణ్ రాయల్ సన్నిహితంగా ఉన్న సమయంలో చాలా విషయాలు వెల్లడించినట్లు లక్ష్మి అన్నారు. పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్ తన వెంట ఉన్నారని ఎప్పుడూ చెప్పేవాడన్నారు. తన వద్ద పవన్ రహస్య జీవితానికి సంబంధించిన పెన్ డ్రైవ్ ఉందని, తనను పవన్ ఏమి చేయలేడని చాలా సార్లు చెప్పినట్లు ఆమె ఆరోపించారు. మాజీ మంత్రి రోజా దగ్గరి బంధువును కూడా కిరణ్ రాయల్ ట్రాప్ చేశారని, అవసరానికి వాడుకొని అవసరం తీరాక, ఆమెపై దాడి చేసిన చరిత్ర కిరణ్ రాయల్ కే దక్కుతుందని సంచలన కామెంట్స్ చేశారు.ఆ కారణం వల్లే వైసీపీ ప్రభుత్వ హయాంలో కిరణ్ రాయల్ ను పోలీసులు అరెస్ట్ చేశారన్నారు. పోలీసులు అరెస్ట్ చేసిన కారణం వేరైతే, పార్టీ కోసం అంటూ కిరణ్ బిల్డప్ ఇచ్చారన్నారు. తనకు టైమ్ వస్తే పవన్ నే బెదిరిస్తానని, నువ్వెంత అంటూ కిరణ్ రాయల్ చాలా సార్లు బెదిరించినట్లు లక్ష్మి చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. జైపూర్ నుండి వచ్చిన లక్ష్మి.. మీడియా సమావేశం ఏర్పాటు చేసిన కామెంట్స్ ఇప్పుడు ఏపీలో హాట్ టాపిక్ గా మారాయి. ఇంతకు లక్ష్మి చేసిన ఆరోపణలు నిజమేనా? కిరణ్ రాయల్ వద్ద పెన్ డ్రైవ్ ఉన్న మాట వాస్తవమేనా? ఆ పెన్ డ్రైవ్ లో ఏముందన్నది ఇప్పుడు చర్చ సాగుతోంది. ఈ అనుమానాలకు తెర పడాలంటే లక్ష్మి చేసిన ఆరోపణలకు కిరణ్ రాయల్ స్పందించాల్సి ఉంది.

# గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్

**సిద్దిపేట, తెలంగాణ ముచ్చట్లు :**
గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యాల విషయం లో ఎటువంటి రాజి పడకుండా కొత్త డైట్ మెనూ ప్రకారం భోజన వసతి అందించాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి తెలిపారు. గజ్వేల్ ప్రజ్ఞపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పాతూరు లోగల మహాత్మ జ్యోతి భాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతులు సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించారు. ఈ గురుకులం లో 484మంది బాలికలు విద్యను అభ్యశిస్తున్నట్లు, గురుకులానికి కావలసిన సౌకర్యాల గూర్చి అడగ్గా ఇడ్లీ పాత్రలు, కొన్ని బాగోన్లు కావాలని, డార్మెటరీ లో విండోస్ డోర్స్ రిపేర్ ఉన్నాయని సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. అన్ని సౌకర్యాలు అందిస్తానని హామీ ఇచ్చారు. డార్మెటరీ గది, వంటగది, స్టోర్ రూమ్ లను పరిశీలించారు. వంట చేసే సిబ్బందితో మాట్లాడారు. కొత్త డైట్ మెనూ అయితే తప్పనిసరిగా పాటించాలని సామాగ్రి దొరకలేదని సాకులు చెప్తే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. స్టోర్ రూమ్ లో కాలం చెల్లిన వస్తువులు వాడకూడదనీ సూచించారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ బై పి సి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ప్రతి సబ్జెక్ట్ పైన గ్రిప్ ఉండాలని ఇష్టంతో చదవాలని తెలిపారు. తెలుగు, ఇంగ్లీష్ తరచూ మాట్లాడుతుంటే వస్తాయని, అతి త్వరలో బోర్డ్ ఎగ్జామ్స్ ఉన్నందున బాగా ప్రిపేర్ మరియు రివిషన్ చెయ్యాలని సమయం వృధా చెయ్యవద్దని అల్ ధ బెస్ట్ తెలిపారు. కలెక్టర్ వెంట గజ్వేల్ తహసీల్దార్, ఎంపిడివో గురుకుల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బాబురావును గెలిపించాలి




**భూపాలపల్లి తెలంగాణ ముచ్చట్లు :** వరంగల్, ఖమ్మం, నల్గొండ టీచర్ల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల్లో 90శాతం ఉన్న బహుజన టీచర్లు ధర్మ టీచర్స్ యూనిటీ మరియు వివిధ అధ్యాపక సంఘాలు బలపరిచిన రిటైర్డ్ హెడ్మాస్టర్ దామెర బాబురావు గెలిపించాలనీ కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి దామర బాబురావు, డిటియు నాయకులు శ్యాంసుందర్, సురేష్ లు విలేకరులతో మాట్లాడారు. టీచర్ల ఎమ్మెల్సీ ప్రాతినిథ్యం శాసనమండలి ప్రారంభం నుండి అగ్రవర్ణ ఆధిపత్య కులాలకి చెందిన టీచర్ల సంఘాల ప్రతినిధులు మాత్రమే పోటీచేసి మనీ, మీడియా మజిల్ పవర్లతో 26 వేలకుపైచిలుకు ఓటర్లుగా నమోదైన ఓటర్లు 5% కూడా లేని అగ్రవర్ణ కూటమికి చెందిన ఒకే సామాజిక వర్గానికి చెందిన ఆయా సంఘాల పేరు మీద ఎన్నికలలో పోటీ చేసి గెలుస్తూ వస్తున్నార న్నారు. వారు తెలంగాణ విద్యా రంగాన్ని అన్ని కోణాల నుండి అభివృద్ధి చేయాల్సిందిపోయి భ్రస్టు పట్టిస్తున్నారు. అందుకనే టీచర్ ఎమ్మెల్సీ దామెర బాబు రావును ధర్మ టీచర్స్ యూనిటీ (డిటియు) మరియు వివిధ అధ్యాపక సంఘాలు బలపరిచిన రిటైర్డ్ హెడ్మాస్టర్ అణగారిన కులాల వ్యక్తి నీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మా టీచర్స్ యూనియన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీ నర్ బొల్లే సాంబయ్య, హనుమకొండ జిల్లా డిటియు కన్వీనర్ సంజీవ్ భూపాలపల్లి జిల్లా డిటియు అధ్యక్షులు సురేష్, ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ , నాయకులు మురళి, జగన్ పాల్గొన్నారు.

# ఆకాశవాణి పాత్ర అద్వితీయం

**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :** రేడియో కిసాన్ దినోత్సవం పురస్కరించు కొని ఆకాశవాణి వరంగల్ కేంద్రంలో శనివారం ఉదయం ఆదర్శ రైతుల సత్కార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ దిలీప్, మున్సిపల్ శాఖ చీఫ్ హార్టికల్చర్ ఆఫీసర్ రమేష్, వ్యవసాయ శాఖ సాంకేతిక అధికారి కమలాకర్ పాల్గొన్నారు. ఆకాశవాణిలో రైతుల కోసం ఉద్దేశించిన కిసాన్ వాణి కార్యక్రమాలు ప్రారంభమైన రోజుని కిసాన్ దినోత్సవంగా పరిగణిస్తూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 15వ తేదీన రేడియో కిసాన్ దినోత్సవం గా ఆకాశవాణి జరుపుతుంది. ఈ సందర్భంగా పూర్వపు వరంగల్ జిల్లా నలుమూలల నుంచి అభ్యుదయ రైతులలో కొందరిని ఎంపిక చేసి ... పదిమంది ఉత్తమ వ్యవసాయదారులుగా గుర్తించి ... ఘనంగా సత్కరించుకున్నది. వీరిలో మహిళా రైతుల కూడా ఉండటం విశేషం. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ మాట్లాడుతూ తాము క్షేత్ర పర్యటనలకు వెళ్ళినప్పుడు లభిస్తున్న స్పందనను దృష్టిలో ఉంచుకొని అనేకమంది రైతులు రేడియో వల్ల ప్రయోజనం పొందుతున్నారని తెలియజేశారు... గ్రామాలలో చాలామంది వ్యవసాయదారులు రేడియోని కుటుంబ సభ్యులలో భాగంగా పరిగణించటం గుర్తు చేసుకున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు జిల్లాలోని ప్రతి




ప్రాంతానికి వెళ్లే ప్రయత్నం చేసినా ... కొత్త వంగడాల వివరాలని.. వ్యవసాయంలో అనుసరించాల్సిన మెలకువలని చేరవేయడం లో ఆకాశవాణి సంపూర్ణంగా తమ పాత్ర నిర్వహిస్తున్నదనీ పేర్కొన్నారు వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ప్రిన్సిపల్ సైంటిస్ట్ దిలీప్ మాట్లాడుతూ ఎన్ని చైతన్య యాత్రలు ఎవరు నిర్వహించిన వ్యవసాయం కోసం ఆకాశవాణి నిర్వహించే పాత్ర సమున్నతమైనదని అన్నారు. వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలతో ఆకాశవాణి కి గల అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు మునిసిపల్ శాఖ ముఖ్య ఉద్యాన శాఖ అధికారి రమేష్ మాట్లాడుతూ వ్యవసాయం అనేది తృప్తితో కూడిన కళాత్మకమైన జీవన విధానమని, మార్పును స్వీకరిస్తేనే మనుగడ సాధ్యమవుతుందని సూచించారు. హరిత విప్లవ ప్రయోజనాలని రైతులకు చేరవేయడంలో ఆకాశవాణి పాత్ర గణనీయమైనదని అన్నారు జిల్లా వ్యవసాయ శాఖ సాంకేతిక అధికారి కమలాకర్ మాట్లాడుతూ వివిధ పంటలు సాగు చేసే సమయంలో ఏ ఏ దశలలో ఎట్లాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే సమాచారాన్ని చేరవేయడంలో ఆకాశవాణి సమర్థవంతంగా కృషి చేస్తున్నదన్నారు. రైతులు అడిగిన సందేహాలకు జిల్లా అధికారులు తగిన సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమం ఆకాశవాణి కిసాన్ వాణి విభాగం అధికారి బొంపల్లి నరేష్ కుమార్ ఆకాశవాణి ప్రోగ్రాం హెడ్ ఇల్లందుల రవికుమార్ అడవి రాజబాబు, డాక్టర్ పశుల ఎల్లయ్య, చిరంజీవి, ఆర్షం సదానందం, పంకజ్ మోహన్ యాద ఉషశ్రీ ఆకాశవాణి సిబ్బంది శివశంకర్, శ్రీనివాసాచార్య, వెంకటరమణ, శ్రీనివాస రాజు, ఉషశ్రీ, రామమూర్తి, విజయలక్ష్మి, రామ మోహన్, చందు, స్వప్న, రమేష్, మొగిలి, సుధాకర్, అశోక్, ఎలిషా, సరిత, అనిల్ ప్రసాద్, పరాంకుశం శ్రీనివాస్, పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థిని గెలిపించుకోవాలి



**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :** : నర్సంపేట పట్టణంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ సంఘాలు సమిష్టిగా కృషి చేయాలని ఏర్పాటు చేసిన సమావేశానికి వివిధ బీసీ సంఘాల నాయకులతో పాటు బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ - సోల్తి సారయ్య గౌడ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి (ఎమ్మెల్సీ) ఎన్నికలలో బీసీ సంఘాలు, ఉపాధ్యాయులు, ఉద్యమకారులు, సామాజిక సంఘాలు బలసర్చిన అభ్యర్థులను గెలిపించుకోవడం కోసం నర్సంపేట నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘం మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని డ్యాగల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు సోల్తి సారయ్య గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు జీజుల సాగర్, జిల్లా కార్యదర్శి నీలారపు నరేందర్ యాదవ్, నియోజకవర్గ నాయకులు సాంబరాతి మల్లేశం, ఖానాపూర్ మండల అధ్యక్షుడు గంద్రాతి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు కందికొండ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, మారపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రేట్ ఫుల్ హెడ్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



**కూకట్‌పల్లి, తెలంగాణ ముచ్చట్లు :** గ్రేట్ ఫుల్ హెడ్ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఈఎస్ఐ హాస్పిటల్ వద్ద ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బాలు సేవ దృక్పథంతో నిర్వహించడం ఎంత సంతోషంగా సంతృప్తిగా ఉందని మరిన్ని సేవసంస్థలు ముందుకు రావాలని కోరుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, నగేష్, ప్రభు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి నియోజకవర్గం జర్నలిస్ట్ నూతన కార్యవర్గం



**కూకట్‌పల్లి, తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(143) కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని శనివారం యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాన్ని మారుతి సాగర్‌లు ప్రకటించారు. నూతన అధ్యక్షులుగా నిమ్మ ల శ్రీనివాస్ ,ప్రధాన కార్యదర్శిగా కోహీర్ నాగ రాజు యాదవ్, కోశాధికారిగా సదా మహేష్ లను నియమిస్తూ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. నియామక ఉత్తర్వులను రాష్ట్ర అధ్యక్షులు అలం నారాయణ స్వయంగా అందజేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్కే దయాసాగర్ లు త్వరలో మిగతా పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ప్రకటించడం జరుగుతుం దని తెలిపారు. జర్నలిస్టు సంక్షేమ కోసం గత పది సంవత్సరాలుగా టీయూడబ్ల్యూజే 143 ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని వివరించారు. కూకట్ పల్లిలో అర్హులైన జర్నలి స్టులందరికీ సంక్షేమ కార్యక్రమాలు అందేలా, వారి సమస్యల పరిష్కారానికి మన యూనియన్ తరపున కృషి చేయాలని కోరారు.

## విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :** నర్సంపేటలో సీజీఆర్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదరుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో భారతీయ కిసాన్ సంఘ్ ద్వారా దుగ్గొండి మండలానికి చెందిన గుడిమహేశ్వరం, మహ్మదాపురం, దుగ్గొండి గ్రామాల రైతుల ట్రాన్స్ఫార్మర్ సమస్యలు, కనెక్షన్ల సమస్యలు, లూజు వైర్ల సమస్యలు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కార్యక్రమంలో రైతులు కూరతోట వెంకటయ్య, పోగుల శ్రీశైలం మరియు భారతీయ కిసాన్ సంఘ్ తరపున రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోలబోయిన మురలీధం, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు గుంపుల మల్లయ్య,జిల్లా కార్యదర్శి బొల్లం శరత్ కుమార్ పాల్గొన్నారు.

## మల్లికాంబ మనోవికాస కేంద్రం స్ఫూర్తిదాయకం: ఏనుగుల రాకేష్ రెడ్డి

**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు :** హన్మకొండ కేంద్రంగా వందలాది మంది దివ్యాంగలకు ఆశాకిరణంగా నిలుస్తున్న మల్లికాంబ మనోవికాస కేంద్రంలో కంప్యూటర్స్‌లో డిగ్రీ చేస్తున్న వారి కోసం హన్మకొండ బాలసముద్రంలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ను చైర్మన్ రామ్ లీలా, సభ్యులు నిఖిల్, కళ్యాణ్ లతో కలిసి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ కంప్యూటర్ ల్యాబ్ శారీరక, మానసిక సవాళ్ళను ఎదుర్కుంటున్న అనేక మంది విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పేదవారిలో శివుణ్ణి దర్శించు కొమ్మని స్వామి వివేకానంద చెప్పాడు. కానీ, దివ్యాన్గుల్లో దేవుణ్ణి దర్శించుకొమ్మని తమ సేవల ద్వారా సమాజానికి సందేశం అందిస్తున్న మల్లికాంబ మనోవికాస కేంద్రం మనకు ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు. ఇలాంటి ఉన్నతమైన కార్యక్రమంలో మమ్మల్ని భాగస్వాములను చేయడం అదృష్టంగా భావిస్తున్నా అన్నారు. గువ్వ రాజేష్, సతీష్ రెడ్డి, రూప్ సింగ్, గణేష్, రేవంత్ లు పాల్గొన్నారు.




## 'నమ్మకద్రోహానికి వారసుడు మాజీ మంత్రి ఎర్రబెల్లి'

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు :** ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు, ప్రజాస్వామ్య యుతంగా పూర్తి మెజారిటీ ఎమ్మెల్యేలతో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కోల్పోతుందని దయాకర్ రావు మాట్లాడడం ఆయన అధికార దాహానికి నిదర్శన్నారు, ఆదరించి అందలం ఎక్కించిన తల్లి లాంటి టిడిపి పార్టీని మోసం చేసి తమ కులబంధువులైన ఆనాటి టిఆర్ఎస్ పార్టీ ఎల్పీలో టిడిపి ఎమ్మెల్యేలను విలీనం చేసింది వాస్తవం కాదా ? మోసం



కుట్రలు ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురి చేయడంలో దయాకర్ రావు దిట్ట కాబట్టి ఆయన కదలికలపై మాకు అనుమానం ఉందని, ఇట్టి విషయంలో సమగ్ర విచారణ జరపాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర డిజిపి ని కలిసి రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు, గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ఒక్కొక్కటి అమలు చేస్తూ ప్రజల అభిమానం చూరగోరుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిరాధారమైన ఆరోపణలు, బదనాం చేయాలని చూస్తే సహించేది లేదంటూ హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ ఎమ్మెల్యేల జోలికి వస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని ద హెచ్చరిస్తున్నామని, తెలుగుదేశం పార్టీలో అన్ని పదవులు అనుభవించి డబ్బులు పదవులకు కక్కుర్తి పడి తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ని మోసం చేసిన దయాకర్ రావు ది నేర చరిత్ర అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై మాట్లాడే నైతిక హక్కు లేదని, తెలంగాణ రాజకీయాల్లో నమ్మకద్రోహానికి ఎర్రబెల్లి దయాకర్ రావు వారసుడనీ అన్నారు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor:BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in